వార్త
21-08-2026

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం

## 35 రోజుల హుండీ లెక్కింపు.. రూ.2,97,95,990



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 20 : బంగారం 18.900 గ్రాములు.. వెండి 1 కిలో 24 గ్రాములు - డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పరిధిలోని వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రధాన, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి రూ.1,81,93,365 నగదు లభించింది. అన్నప్రసాదం హుండీల నుంచి రూ.1,16,02,625 నగదు లభించగా, మొత్తం 35 రోజుల హుండీ ఆదాయం రూ.2,97,95,990గా నమోదైంది. అదేవిధంగా గత హుండీల ద్వారా రోజుకు సగటున రూ.7,93,823 ఆదాయం రాగా, ఈసారి రోజువారీ సగటు ఆదాయం రూ.8,51,314గా నమోదైనట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపులో బంగారం 18 గ్రాములు 900 మిల్లీగ్రాములు, వెండి 1 కిలో 24 గ్రాములు లభించాయి. వివిధ దేశాలకు చెందిన 84 విదేశీ కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభించాయి. హుండీ లెక్కింపు ప్రక్రియలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు, గ్రామస్థులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారులు పర్యవేక్షించారు.

# రాజేశ్వరీ నగర్‌లో కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పర్యటన

## ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ఆదేశం





కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : నగరంలోని రాజేశ్వరీ నగర్ ప్రాంతంలో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?ఆక్రమణల తక్షణ తొలగింపు: కాలనీ రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన బడ్డీ కొట్టు వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని స్థానికులు తెలపగా, ఆ ఆక్రమణను తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ లెవలింగ్ సరిగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచిపోతోందన్న ఫిర్యాదుపై కమిషనర్ స్పందించారు. వెంటనే సంబంధిత ఎస్ఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మాట్లాడి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అపార్ట్‌మెంట్ల వద్ద చీకటిగా ఉంటోందని స్థానికులు కోరగా, హెచ్‌టీ లైన్ భద్రతా నిబంధనలను పరిశీలించి త్వరలోనే రెండు కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో రోజుకు రెండు పూటలా సరిపడా నాణ్యమైన తాగునీరు అందుతోందని స్థానికులు కమిషనర్ ఎదుట హర్షం వ్యక్తం చేశారు.వాతావరణ మార్పులను అరికట్టేందుకు, భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కమిషనర్ పిలుపునిచ్చారు. రాజేశ్వరీ నగర్‌లోని ఖాళీ ప్రదేశాలలో నీడనిచ్చే పెద్ద మొక్కలను (షాడో ట్రీస్) విరివిగా నాటి సంరక్షించాలని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. కాకినాడను స్వచ్ఛమైన, పచ్చని 'హరిత నగరం'గా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ ఎస్ఈ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, డిఈలు ఫణీంద్ర ,లక్ష్మీనారాయణ, డీసీపీ కృష్ణారావు, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, ఈఈ మాచరాజు, బిజెపి సీనియర్ నాయకులు సూర్యనారాయణ రాజు కాలనీవాసులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం

## కాకినాడ జిల్లా పోలీసుల 'స్టాప్ వాష్ అండ్ గో' వినూత్న కార్యక్రమం



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా కాకినాడ జిల్లా పోలీసులు వినూత్న డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం. కిషోర్ కుమార్ పర్యవేక్షణలో కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక వాహనతనిఖీలునిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సీఐ ఎన్. రమేష్, ప్రత్తిపాడు మహిళా ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.?రాత్రి మరియు తెల్లవారుజాము వేళల్లో సుదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు నిద్రమత్తు, అలసట కారణంగా ప్రమాదాలకు గురికాకుండా పోలీసులు 'స్టాప్ వాష్ అండ్ గో' (ఫేస్ వాష్), 'డ్రంక్ అండ్ డ్రైవ్' కార్యక్రమాలను నిర్వహించారు. నిద్రమత్తులో ఉన్న వాహనదారులను గుర్తించి వాహనాలు ఆపి, ముఖం కడుక్కోవాలని సూచించారు. అనంతరం వారికి టీ అందించి, రహదారి భద్రతా నియమాలపై అవగాహనకల్పించారు.నిద్రమత్తు, అలసట ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకూడదు. సుదూర ప్రయాణాలకు ముందు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలి. మద్యం తాగి వాహనం నడపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాక తీవ్ర ప్రాణనష్టానికి దారితీస్తుంది. వేగ నియంత్రణ: అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి. పరిమిత వేగమే ప్రయాణాన్ని సురక్షితం చేస్తుంది. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పక ధరించాలి. తక్కువ దూరమే కదా అని వన్-వే నిబంధనలను ఉల్లంఘించరాదు. ఇంట్లో కుటుంబ సభ్యులు మీ రాక కోసంఎదురుచూస్తుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ప్రతి వాహనదారుడూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జగనన్నకు రాఖీ కట్టిన దుంగా మంగ

**రాజమహేంద్రవరం, ఆగస్టు 20** : వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవాలయం మాజీ చైర్ పర్సన్ దుంగా మంగ లక్ష్మీ ముందస్తుగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో వై ఎస్ జగన్ ను దుంగా మీరా సురేష్, దుంగా మంగా లక్ష్మీ దంపతులు కలుసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి తనవెంటే ఉంటూ వచ్చిన సురేష్ దంపతులను జగన్ అభినందిస్తూ రానున్న ఎన్నికల్లో వై సి పి ప్రభుత్వమేనని, త్వరలో పాదయాత్రతో జనం ముందుకు రానున్నట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం జనంలో ఉండాలని సురేష్ దంపతులను ఆదేశించారు జగన్. తూర్పు గోదావరి జిల్లా రాజకీయాలను రాజమండ్రిలో పార్టీ పరిస్థితిపై జగన్ ఆరా తీశారు.జగనన్న ను మళ్ళీ సిఎం చేసే వరకు తాము విశ్రమించమని ఈ సందర్భంగా మీరా సురేష్ దంపతులు తెలిపారు. అధినేత క్యాడర్ తో ముఖా ముఖి మాట్లాడటం ప్రజా సమస్యలు, పార్టీ అంతర్గత వ్యవహారాలు చర్చించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# గోనేడ వద్ద బెడ్ రెగ్యులేటర్ నిర్మించాలి

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో డిమాండ్



జగ్గంపేట,అమరావతి, ఆగస్టు20 జి ఎస్ బి వార్త : అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం తరువాత ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మంత్రి ఈమధ్య మా ప్రాంతమంతా పర్యటించారని ఆయన వాస్తవాలు అన్ని చూశారని అన్నారు. 1972 ఏలేరు నిర్మాణం జరిగింది అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఈ కాలువకు సాగునీరు, వరద నీరు పోవడానికి ఒకే కాలువ ఉందని అన్నారు. పూర్వం రిజర్వాయర్ నిర్మాణానికి ముందు తిమ్మాపురం బెడ్ రెగ్యులేటర్ ద్వారా ఆ రోజుల్లో 65 వేల ఎకరాలకు వంతుల వారి నీళ్లు ఇచ్చే అవకాశం ఉండేదని రిజర్వాయర్ నిర్మాణం తర్వాత 53 వేల ఎకరాలకే నీలిచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ఎందుకంటే కొంత ఆయకట్టు తీసుకెళ్లి గోదావరి లోకి కలపడం జరిగిందని అన్నారు. 53 వేల ఎకరాలకు కూడా డి సి ఆర్ మెయిన్ లూయిస్ 600 క్యూసెక్కుల కెపాసిటీతో ఏర్పాటు చేయడం జరిగింది. కానీ 1800 క్యూసెక్కుల నీరు కిందకి వదిలితేనే కానీ ఈ ఆయకట్టు కు నీరు అందే పరిస్థితి లేదని అన్నారు. ఈ పరిస్థితి ఎక్కడ లేదని సిల్వే నుంచే నీరు వదలడం జరుగుతుందని అన్నారు. దీనికి ఫేజ్ వన్ ఆధునికరణ అని గత ప్రభుత్వాలుచాలా డబ్బులు ఖర్చు చేయడం జరిగింది. ఒక రైతుగా నా దృష్టిలో ఒక్క రూపాయి కూడా ఉపయోగ పడలేదని నా అభిప్రాయమని దాని జోలికి ఇప్పుడు పోదలుచుకోలేదని అన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న కారణంగా 12 సంవత్సరాలలో రెండు సంవత్సరాల 24 టీఎంసీల నీటి సామర్థ్యంతో ఏలేరు నిండుతుందని మిగతా అన్ని సంవత్సరాలు 50% రిజర్వాయర్ నీటితో ఉంటుందని మా అందరి అభ్యర్థన మేరకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పురుషోత్తపట్నం పేజ్ 2 ద్వారా 1800 కోట్ల రూపాయల ఖర్చుతో 1400 క్యూసెక్కుల నీటిని పోలవరం కాలవ నుండి ఏలేరు జలాశయంలోకి లిఫ్ట్ చేయడం జరుగుతుందని ఇది వాస్తవమని అన్నారు.వీటన్నిటికంటే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూత్రీకరణతో 53 వేల ఎకరాలకు 600 క్యూసెక్కుల నీటిని వదిలితే రైతులు రెండు పంటలు పండించుకోవచ్చని అంతేకాకుండా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కి విశాఖపట్నం త్రాగునీరు అవసరాలకు ఎల్ఎంసీ కాలువ ద్వారా నీటిని అందించవచ్చని అన్నారు. ముఖ్యంగా నేను కోరేది ఏమిటంటే 53 వేల ఎకరాలకు 600 క్యూసెక్కుల నీటి తోటి పంటలు పండించుకోవడానికి కాలువలు పరిరక్షించుకోవడానికి మంత్రి గారిని నేను కోరేది ఏమిటంటే గోనేడ వద్ద బెడ్ రెగ్యులేటర్ నిర్మాణం చేసుకోవాలని మూడు కిలోమీటర్లు సాయిల్ చాలా గట్టిగా ఉంటుందని కింద ఆయకట్టు రైతులకు నష్టం ఏమీ ఉండదని కాబట్టి పేజ్ వన్ నిధులతో ఆటోమేటిక్ గేట్లతో గోనేడ వద్ద ఒక రెగ్యులేటర్ నిర్మిస్తే 600 క్యూసెక్కుల ఆయికట్టుకు వెళ్లి రైతులకు నీరు అందుతుందని అన్నారు. ఫేజట వన్ ఆధునీకరణ నిధులతో ఈ నిర్మాణం చేపట్టి తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండే విధంగా దీనిపై ఇరిగేషన్ శాఖ మంత్రి యాక్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో ప్రస్తావించారు.

# పశువుల సంరక్షణపై నిర్లక్ష్యం..

## యాజమాన్యాలపై చర్యలు ఉంటాయా?..



గోకవరం ఆగస్టు 20జిఎస్బి వార్త : తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం గోకవరంలో మూగజీవాల సంరక్షణపై నిర్లక్ష్యం కొనసాగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు పశువుల యజమానులు రాత్రి వేళల్లో పశువులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలేస్తుండటంతో అవి రహదారులపైనే సంచరిస్తూ, నిద్రిస్తూ ప్రమాదాలకు గురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రోడ్లపై పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను మూగ జీవాలు తినడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నాయని, అదే సమయంలో రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకూ అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో రోడ్లపై పశువులు ఉండటంతో వేగంగా వచ్చే వాహనదారులు వాటిని ఢీకొనే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు పశువుల యజమానులు తమ మూగజీవాల సంరక్షణ బాధ్యతను విస్మరించకుండా వాటిని రోడ్లపై వదలకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే సంబంధిత అధికారులు రోడ్లపై పశువులను వదలవద్దని హెచ్చరిస్తున్నప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు పశువుల యజమానులతో అధికారులు సమావేశం నిర్వహించి రహదారులపై పశువులను వదిలితే కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు, నిర్లక్ష్యం కొనసాగితే వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు. పశు సంరక్షణ తో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# వరుణ యాగం నిర్వహించిన మాజీ మంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల



జగ్గంపేట ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : గౌరవ శ్రీయనమల రామకృష్ణుడు గారు తేటగుంట క్యాంప్ కార్యాలయంలో వరుణ యాగం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీజ్యోతుల నవీన్ గారు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తుని నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు యనమల రాజేష్ జ్యోతుల నవీన్ గారిని ఘనంగా సత్కరించారు

# కాకినాడ జిల్లాలో ఘనంగా ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

## 'స్వర్ణాంధ్ర - ఆరోగ్యాంధ్ర' దిశగా అడుగులు - జిల్లా వైద్య అధికారి అనిత



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారిణి అనిత నేతృత్వంలో మలేరియా నివారణ విభాగం సిబ్బంది భారీ ర్యాలీలు, మానవహారాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అనిత మాట్లాడుతూ బ్రిటిష్ శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న ఆడ అనాఫిలిస్ దోమ ద్వారానే మలేరియా వ్యాప్తి చెందుతుందని కనుగొన్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తుచేశారు. దోమల నియంత్రణకు చేపట్టిన ప్రతి శుక్రవారం ఇళ్లలోని నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి ఆరబెట్టాలని, దీని ద్వారా డెంగ్యూ, మలేరియా లార్వాల ఉత్పత్తిని అరికట్టవచ్చని సూచించారు.జీవ నియంత్రణ పద్ధతిలో భాగంగా జిల్లాలోని వివిధ నీటి వనరుల్లో 2 లక్షల గంబూషియా చేపలను విడుదల చేశారు. ఇవి దోమల లార్వాలను ఆహారంగా తీసుకుని వాటి వృద్ధిని అడ్డుకుంటాయి.డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయడం వల్ల నీటిపై తెట్టు ఏర్పడి, లార్వాలకు ఆక్సిజన్ అందకుండా నశిస్తాయి.హాస్టల్ విద్యార్థుల రక్షణార్థం జిల్లా వ్యాప్తంగా 4,953 దోమతెరలను పంపిణీ చేయడంతో పాటు సరిపడా మస్కిటో రిపెల్లెంట్లను అందుబాటులో ఉంచారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాధుల చికిత్సకు అవసరమైన అన్ని మందులు, పరీక్షా కిట్లు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిద్ధంగా ఉన్నాయి.దోమ పుట్టకూడదు - మనల్ని కుట్టకూడదు" అనే నినాదంతో ప్రజలు అప్రమత్తంగా ఉ ంటే 90 శాతం వరకు దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని డీఎంహెచ్‌వో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 'స్వర్ణాంధ్ర - ఆరోగ్యాంధ్ర 2047' లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యానికి శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దోమల దినోత్సవం పై అవగాహన సదస్సు



డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణ లో "ప్రపంచ దోమల దినోత్సవం "సందర్భంగా గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. ఎస్. సుధాకర్ రెడ్డి సమక్షంలో కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం మరియు అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు . "మనమందరం కలసి ముందుకు అడుగు వేస్తే దోమలను నిర్మూలించగలం,వ్యాధులను నియంత్రించగలం,ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం అనే ఈ సంవత్సరం నినాదం తో ముందుకు వెళ్లాలని సర్. రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమవలన సోకుతుందనే విషయాన్ని 1897ఆగస్టు 20న ప్రపంచానికి తన పరిశోధన ద్వారా తెలియపరచుట వలన ఆగస్టు 20వ తేదీ ని అంతర్జాతీయ దోమల నివారణా దినోత్సవం గా జరుపుతారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్. పి. హెచ్. ఏ. పవన్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఫ్రైడే డ్రైడే కార్యక్రమం గురించి అవగాహన కలిగి సమాజానికి దోమల నిర్మూలనలో తమవశీతు కృషి చేయాలని డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్య వంటి కీటక జనిత వ్యాధులు నిర్మూలనలో మంచి పాత్ర పోషించాలని సమిష్టి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ చైతన్య, జి. శ్రీనివాస్ వైద్య సిబ్బంది మోనిక, అరుణ, విశ్వనాథం, ప్రభావతి, వెంకటలక్ష్మి, పవన్, రమణ, ఎమ్. శ్రీనివాస్, అప్పారావు, ఆశాలు నాగలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు

## కూటమి ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

## ఆంధ్రప్రదేశ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ పప్పు దుర్గా రమేష్ హర్షం



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు పప్పు దుర్గా రమేష్ కొనియాడారు. స్థానిక వెంకీ రెసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పప్పు దుర్గా రమేష్ మాట్లాడుతూ ?గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర బీసీల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో న్యాయపరమైన చిక్కుల వల్ల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గడంతో బీసీలు దాదాపు 16,800 పదవులను కోల్పోయారని, ప్రస్తుత ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ పూర్తిస్థాయి రిజర్వేషన్ల అమలుకు పూనుకోవడం అభినందనీయమన్నారు. ప్రకటించిన రిజర్వేషన్లకు పటిష్టమైన చట్టబద్ధత కల్పించి, భవిష్యత్తులో ఎటువంటి సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు రాకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే ఎన్నికల్లో బీసీ యువతకు, తగిన ప్రాతినిధ్యం లేని ఉపకులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోస్టర్ విధానాన్ని పక్కాగా కొనసాగించడంతో పాటు బీసీ రక్షణ చట్టాన్ని త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, సుందరపల్లి వి.వి.ఎస్. గోపాలకృష్ణ, తెలగ్రాపు లక్ష్మీ గణేష్, బొబ్బిలి గోవిందు, గదుల సాయిబాబా, మన్నే నాగేశ్వరరావు, కొక్కిలగడ్డ గంగరాజు, నక్కిన విజయలక్ష్మి, వెల్ల పాపారావు, కలిదిండి సురేష్, కొండేటి గంగాధర్, పలివెల లక్ష్మీరాజ్, ఆవుపాటి నూకరాజు, కొమ్మన తాతారావు తదితర వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుని నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలి

## మరణానికి కారణమైన లవ్ జిహాదీ సాదిక్ ఖాన్‌'ను అరెస్ట్ చేయాలని వినతి



కాకినాడ సిటీ ఆగస్ట్ 20 జి ఎస్ బి వార్త : పిఠాపురం పంచాయతీరాజ్ ఎఇగా విధులు నిర్వహిస్తున్న టిల్లపూడి నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని ఆ కుటుంబం మరణానికి కారణమైన లవ్ జహాది షేక్ సాదిక్ ఖాన్‌'ను అరెస్టు చేయాలని కాకినాడ జిల్లా శాలివాహన సంఘం సభ్యులు గురువారం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్‌'కు వినతిపత్రం సమర్పించారు. గురువారం సంఘ సభ్యులతో పాటు బీజేపీ నాయకులు యేనిమిరెడ్డి రెడ్డి మాలకొండయ్య, మానేపల్లి అయ్యాజీ వేమా, టీడీపీ మైనార్టీ నేత ఎండి ఆన్సర్ తదితరులు మాట్లాడుతూ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని మృతికి కారణమైన లవ్ జహాది సాదిక్ ఖాన్‌'ను అరెస్ట్ డిమాండ్ చేశారు. అలాగే సాదిక్ వెనక ఎవరున్నారో కూడా కూపీ లాగి వారిని కూడా అదుపులో తీసుకోవాలని సూచించారు. సాదిక్ లాంటి వ్యక్తి వల్ల మొత్తం ముస్లిం సమాజానికి నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బలమైన కేసు నమోదు చేసి సాదిక్ ఖాన్‌'కు ఉరిశిక్ష వేయాలని వారు కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌'ను కోరారు. వారి వెంట శాలివాహన సంఘం నాయకులు టిల్లపూడి నాగేశ్వరరావు, బి సత్యనారాయణ, యు నారాయణ రావు, కే సుబ్బారావు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఎల్లవరం, దుప్పులపాలెం అవగాహన ర్యాలీ

అడ్డతీగల,(జిఎస్‌బి వార్త) ఆగస్టు20: ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లవరం, దుప్పులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద గురువారం వైద్యాధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమ పుట్టరాదు- దోమ కుట్టరాదు చిన్న దోమ-పెద్ద ముప్పు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీటి నిల్వలు లేకుండా పాత టైర్లు,కొబ్బరి చిప్పలు,ప్లాస్టిక్ వస్తువులు,పూల కుండీలు లలో నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోదకాలు, మెదడువాపు వంటి పలు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని దోమల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వ్యాప్తిని చాలావరకు అరికట్టవచ్చని వైద్యాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుప్పులపాలెం పిహెచ్‌సి వైద్యురాలు దివ్య, ఎల్లవరం పిహెచ్‌సి వైద్యురాలు దేవి ప్రియాంక, ఎస్‌యూఓ కె.లక్ష్మణరావు, ఎంటిఎస్ పి.శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాలలో ఘనంగా మెగా జాబ్ మేళా

## 1,000 ఉద్యోగాల భర్తీ లక్ష్యం



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : స్థానిక రాజీవ్ గాంధీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, స్థానిక రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సహకారంతో కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ప్రతి నియోజకవర్గంలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేళా ద్వారా దాదాపు 1,000 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతా నానాజీ తనయుడు సందీప్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి గోపీకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ రవికాంత్, సంయుక్తంగా వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు, నిరుద్యోగ యువత తరలివచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి గోపీకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ రవికాంత్ మాట్లాడుతూ ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), ఫార్మా, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సేల్స్, హోటల్ మేనేజ్‌మెంట్ వంటి రంగాలకు చెందిన 22కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. 80 ఏళ్ల చరిత్ర కలిగిన స్థానిక 'రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్' సంస్థ సైతం ఆటోక్యాడ్ డిజైనర్లు, టెక్నీషియన్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించింది. అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన ప్రముఖ ఏఐ స్టార్టప్ సంస్థలు అర్హులైన యువతకు ఉద్యోగాలతో పాటు ఇంటర్న్‌షిప్‌లను ఆఫర్ చేశాయి. డిగ్రీ, ఇంజనీరింగ్ 3వ సంవత్సరం విద్యార్థులకు కూడా ఈ ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడం విశేషం.ఎంపికైన అభ్యర్థులకు నెలకు ?15,000 నుండి ?25,000 వరకు వేతనం లభించనుంది. యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా గరిష్టంగా కాకినాడ పరిసర ప్రాంతాల్లోనే పోస్టింగ్ ఇస్తారు.?ఇంటర్వ్యూల తుది ఫలితాలను రాబోయే 3 నుండి 4 రోజుల్లో ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వమే స్వయంగా కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకురావడం వల్ల గ్రామీణ యువతకు మేలు చేకూరిందని కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

# పేద టీడీపీ కార్యకర్తలకు నెలకు 2,000 పింఛన్

## కటకంశెట్టి బాబీ ప్రకటన



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : తెలుగుదేశం పార్టీ జెండాను నమ్ముకుని కష్టకాలంలో నిలబడిన పేద, వృద్ధ కార్యకర్తలకు అండగా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ముందుకొచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 100 మంది పేద కార్యకర్తలను ఎంపిక చేసి, తన సొంత ఫౌండేషన్ ద్వారా నెలకు ?2,000 చొప్పున ఆర్థిక సాయం (పింఛన్) అందజేస్తామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబీ మాట్లాడుతూ, గత అయిదారేళ్ళు పాటు విపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో కష్టనష్టాలను భరించి పార్టీని కాపాడిన కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా ఆదుకుంటామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ చేపట్టిన 'పి4' స్ఫూర్తితో ప్రారంభించిన ఈ సంక్షేమ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని భవిష్యత్తులోనూ కేడర్‌కు ఎల్లవేళలా అండగా ఉంటానని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పార్టీ కోసం నిరంతరం శ్రమించి, క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికిని కాపాడిన బాబీకి అధిష్టానం తగిన గుర్తింపుతో పాటు ఉన్నత పదవి ఇవ్వాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో కోరారు. ఎన్నికల్లో కూటమి విజయంలోనూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మండల మరియు గ్రామ కమిటీల ప్రతినిధులు పాల్గొని కటకంశెట్టి బాబీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా బంగారు వరలక్ష్మి కానుక...

## లక్కీడ్రాలో గెలిపొందిన 230 మంది మహిళలకు బంగారు రూపులు, పంపిణీ చేసిన కంబాల దంపతులు - వెయ్యి మందికి పట్టు చీరలు పంపిణీ...

గోకవరం ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : రాజానగరం మాధవి ఫంక్షన్ హాల్ లో రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రెండోవ రోజు రాజానగరం మండలానికి చెందిన నరేంద్రపురం, నందరాడ, సీతారాంపురం, పల్లకడియం, భూపాలపట్నం, ముక్కనాడ, కొత్త వెలుగుబంధ, పాత వెలుగుబంధ గ్రామాలకు సంబంధించి, నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీడ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారీగా మహిళలు, తరలివచ్చి పాల్గొన్నారు. తొలిత కంబాల శ్రీనివాసరావు, దంపతులకు స్థానికులు, పార్టీ నాయకులు, పలు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి పేద మహిళ ఆనందంగా వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవాలనే సంకల్పంతోనే బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో నేను కార్యకర్తగా సేవ చేశానని, మూడు నెలల క్రితం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1గా నియమించడం జరిగిందన్నారు. బీఎల్ఏ-1 నియామకం అనంతరం 248 మంది బీఎల్ఏ-2లను నియమించి, సర్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇటీవలే రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కూడా నియమించడం జరిగిందన్నారు గత నెల 11వ తేదీ నుంచి పలు గ్రామాలలో దాదాపుగా ఇప్పటి వరకు 85,000 పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం లక్ష పట్టు చీరలు పంపిణీ చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. అలాగే జగ్గంపేట, రాజానగరం రంపచోడవరం నియోజకవర్గంలో ఈ ఏడాది 4,000 బంగారు రూపులు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలో కులమతాలకతీతంగా గెలిపొందిన 230 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలను కంబాల శ్రీనివాసరావు దంపతులు ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే 1,000 మంది మహిళలకు పట్టు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లపై కాకినాడ ట్రాఫిక్ పోలీసుల కొరడా

## 110 వాహనాలపై కేసులు




కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా, ఫ్యాన్సీ నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై కాకినాడ ట్రాఫిక్-2 పోలీసులు కొరడా ఝుళిపించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో ట్రాఫిక్-2 పోలీసులు పట్టణ పరిధిలో గురువారం విస్తృతంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలు పాటించని 110 వాహనాలను గుర్తించి, వాటి యజమానులకు జరిమానా విధించారు. అనంతరం వాహనదారులతోనే ఆ అక్రమ నంబర్ ప్లేట్లను తొలగింపజేసి, నిబంధనల ప్రకారం స్పష్టమైన నూతన నంబర్ ప్లేట్లను అమర్చారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ డాక్టర్ ఎం. కిషోర్ కుమార్ వాహనదారులకు అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు. అస్పష్టమైన నంబర్ ప్లేట్లను చైన్ స్నాచింగ్‌లు, వాహన దొంగతనాలు, హిట్ ఴ రన్ వంటి నేరాల అనంతరం వాహనాలను గుర్తించకుండా ఉండేందుకు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా ఉన్న నంబర్ ప్లేట్లనే వాడాలని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. నంబర్ ప్లేట్లపై ఫ్యాన్సీ ఫాంట్లు, వక్రీకరించిన అక్షరాలు ఉండకూడదు దూరం నుంచే స్పష్టంగా కనిపించేలా ఉండాలి. అనధికారిక పేర్లు, పదవులు, ఇతర సందేశాలు లేదా స్టిక్కర్లు అంటించడం చట్టరీత్యా నేరం. నంబర్ ప్లేట్‌ను దాచడం లేదా మార్చడం తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణిస్తారని అన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్-2 ఇన్‌స్పెక్టర్ డి. రామారావు, ఎస్సైలు బి. రాజేష్ కుమార్, ఎమ్.ఎస్.ఎన్. రాజు, ఏ. సత్యనారాయణ, పి. సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మేజర్ డ్రైన్ పనులకు రంగనాగ్ శంకుస్థాపన



పెద్దాపురం, ఆగస్టు 20, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని కుమ్మరి వీధి (సంత మార్కెట్ రోడ్డు సమీపంలో) రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మేజర్ డ్రైనేజీ పనులకు గురువారం జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ ఏఇ , డిఇ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాగ్, సూరిబాబు రాజులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో పెద్దాపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాన్నారు. ఈ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేసి స్థానిక ప్రజల ఇబ్బందులను శాశ్వతంగా తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సవాల విజయవంతం పై కృతజ్ఞతలు



పెద్దాపురం, ఆగస్టు 20, జి ఎస్ బి వార్త : పెద్దాపురం ఇలవేల్పు దేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి 37 రోజుల జాతర మహోత్సవాలు విజయవంతం పై ఆలయ కార్యనిర్వాహణాధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఇత్సవాల ముగింపు రోజు అమ్మవారికి విశేష పూజలు చేపట్టి ప్రత్యేక రీతిలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఉత్సవాల విజయవంతానికి అన్నివిధాలా సహకరించిన అధికారులు, దాతలు, మీడియా, ప్రజా ప్రతినిధులకు, ఆలయ ధర్మకర్తల కుటుంబాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సొంత పనులు, సొంత విధులతో క్షణం తీరిక లేకుండా ఉండే ప్రస్తుత రోజుల్లో మరిడమ్మ అమ్మవారి సేవకోసం ముందుకు వచ్చి సహకరించిన పోలీస్, మున్సిపాలిటీ, దేవాదాయ శాఖ, రెవెన్యూ, ట్రాన్స్ కో, వంటి అన్ని శాఖల అధికారులు సిబ్బందికి భక్తులకు ప్రసాదాలు అందించిన సేవా సంస్థలను, దాతలను, వాలంటీర్లను ఆమె గుర్తుచేసుకున్నారు. ఇదే సహకారం రానున్న రోజుల్లోను అందించాలని ఈ సందర్భంగా ఆలయ అధికారి విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన గెజిట్ ప్రదర్శన

సామర్లకోట, సెప్టెంబర్ 20, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజనకు సంభందించి గెజిట్ నోటిఫికేషన్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం ప్రకటించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకా రావు మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం జనవరి 1 ఉత్తర్వుల ప్రకారం సామర్లకోట మున్సిపాలిటీలో ఉన్న 31 వార్డులను 36 వార్డులుగా విభజించేందుకు తయారు చేసిన ప్రతిపాదనలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఆమోదం లభించినట్టు చెప్పారు. దానికి సంభందించి గెజిట్ ప్రతులను అన్ని సచివాలయాల్లో, తహశీల్దార్ కార్యాలయంలో, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, శాఖ గ్రంధాలయంలో ప్రజల సమాచారం కోసం ప్రదర్శించినట్టు కమిషనర్ చెప్పారు.



# 350 మందికి ఉచిత వైద్య పరీక్షలు




పెద్దాపురం, ఆగస్టు 20, జి ఎస్ బి వార్త : "మానవ సేవయే మాధవ సేవ" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 1600కు పైగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి లక్షలాది మంది పేద ప్రజలకు విశేష సేవలు అందించిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ "వర్డ్" ఆధ్వర్యంలో పాత పెద్దాపురం 1వ వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులచే జనరల్ వ్యాదులకు సంభందించి, కంటి పరీక్షలు, దంత వైద్యం, బీపీ, బ్లడ్ షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి 50శాతం రాయితీతో కళ్ళజోళ్ళు, శస్త్రచికిత్స (ఆపరేషన్) అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడానికి ఏర్పాట్లు చేశారు. "మానవ సేవే మాధవ సేవ" అనే పవిత్ర నినాదంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 350 మందికి పైగా ప్రజలు హాజరు కాగా, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో "వర్డ్"సంస్థ బోర్డు సభ్యులు, ఆరెళ్ల రాఘవలు లోకల్ కోఆర్డినేటర్లు, ఏరియా ఇన్ చార్జ్‌లు, పి4 ఆఫీస్ ప్రతినిధి కిరణ్ , సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర ఆలయానికి ఇత్తడి బిందెలు అందజేత



పెద్దాపురం, ఆగస్టు 20, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో వేంచేసిఉన్న శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 6న జరుగనున్న "సప్త జలాభిషేకం" పూజలకు గానూ దాతల సహకారంతో రూ.15,000 విలువగల 8 ఇత్తడి బిందెలు ఆలయంలో గురువారం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కె జగదీశ్వర రావు మాట్లాడుతూ దాతలు బి వెంకటరమణ, కె శ్రీనివాసరావు, ఎస్ నీలకంఠేశ్వరరావు, శ్రీ పి కోటిలింగేశ్వరరావు, పి గోవిందరాజు లు ముందుకు వచ్చి స్వామివారి పూజలకు ఈ ఇత్తది బిందెలు సమర్పించినట్టు చెప్పారు. కాగా ఈ సందర్భంగా దాతల నుంచి వాటిని స్వీకరించి వారికి ఆలయంలో ఆశీర్వచనాలను ఆలయ అర్చకులచే ఈవో అందజేశారు.

# వర్ల రామయ్య కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల ఖండవల్లి లక్ష్మి శుభాకాంక్షలు..



కోరుకొండ ఆగస్టు 20 (జిఎస్ బి వార్త) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం పట్ల ఆంధ్ర తెలంగాణ మహిళా కౌన్సిల్ ప్రొటెక్షన్ చైర్మన్ ఖండవల్లి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మా కుల పెద్దలు గౌరవనీయులు వర్ల రామయ్యకి ఎమ్మెల్సీ రావడం చాలా సంతోషం వ్యక్తపరుస్తున్నాను. వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నిజంగా కష్టపడే నాయకులు కార్యకర్తలు పట్ల తెలుగుదేశం ప్రభుత్వం చాలా సూపర్ అని ఖండవల్లి లక్ష్మి కృతజ్ఞతలు మీడియా ద్వారా తెలియజేశారు. నారా చంద్రబాబునాయుడు చాలా తెలివైన వ్యక్తి అపర మేధావి. ఆయన ఎవరికి ఎప్పుడు ఏమి ఇవ్వాలో ఆయనకు తెలుసు. కష్టపడే ప్రతి ఒక్కరిని గుర్తించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు. మీరు ఇంట్లో కూర్చొని సెల్ ఫోన్స్ తో ఏం మాట్లాడుతున్నారో కూడా నేను ఇక్కడ కూర్చొని చెప్పగలను అని చంద్రబాబు ఒకానొక సందర్భంలో అన్నారు అని లక్ష్మీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిని కూడా ప్రోత్సాహం చేస్తూ ఆయన ఎస్సీ బీసీ మైనార్టీలను కించపరచకుండా ఆయన ప్రతి ఒక్కరికి ఒక ఉన్నతమైన గౌరవం అయితే అందిస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు కూడా తెలియజేసుకుంటున్నాను. అలాగే మా తెలుగుదేశం పార్టీలో వర్ల రామయ్య గారు ప్రోత్సహించి ఆయన ఉద్యోగాన్ని కూడా పక్కనపెట్టి చంద్రబాబు నాయుడు గారికి అండగా నిలబడిన నాయకుడు వర్ల రామయ్య కు ఈరోజు ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం సామాన్యమైన కాదని ఖండవల్లి లక్ష్మి అన్నారు. వర్ల రామయ్య గారికి ఈ రూపంలో ఆయనకి తెలుగుదేశం తరఫునుంచి ఈ గౌరవం దక్కినందుకు నేను ఒక దళిత మహిళ నాయకురాలుగా చాలా గర్వపడుతున్నాను. ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మీడియా ద్వారా తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి బాట వేసినటువంటి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సపోర్ట్ గా ఉంటున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు కి కూడా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ స్థానిక ఎలక్షన్లు వస్తున్నాయి కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉంటుంది తెలుగుదేశం పార్టీ దళిత మహిళ నాయకురాలుగారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి గొప్ప పదవి ఇచ్చినటువంటి మా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కూడా పాదాభివందనం తెలియజేస్తున్నాను.

# సీనియర్ కళాకారులు "అరుణ్ జీ" మృతికి సంతాపం



పెద్దాపురం, ఆగస్టు 20, జి ఎస్ బి వార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సీనియర్ కళాకారుడిగా విశాఖ జిల్లా ప్రజానాట్యమండలి ఉద్యమ నిర్మాతగా కృషి చేసిన అరుణ్ జీ మృతికి ప్రజానాట్యమండలి పెద్దాపురం మండల కమిటీ నివాళులర్పించింది. పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో అరుణ్ జి చిత్రపటానికి ప్రజానాట్యమండలి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి నాయకులు కేదారి నాగు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కళారూపాల తయారు చేయడంలోనూ వాటిని ప్రదర్శించడంలోనూ కళాకారుల సమీకరించడంలోనూ అరుణ్ జి ఎంతో కృషి చేశారన్నారు. అనారోగ్య సమస్యలు ఎన్ని ఉన్నా వాటన్నిటినీ పక్కనపెట్టి విశాఖ జిల్లాలోనూ ప్రజానాట్యమండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ నిర్మించడంలో ఆయన కృషి మరువలేనిదని తెలిపారు. ప్రజల కోసం కళారూపాలు తయారుచేసి ప్రదర్శన చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ సిరిపురపు బంగారు రాజు, పెద్దాపురం మండల కార్యదర్శి రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, గరగపాటి పెంటయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వార్త



## స్థానిక రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు FIXED DEPOSIT అందజేత



గోకవరం ఆగస్టు 20 జీఎస్బి వార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మగ్దూం రఫీ 51,116 రూపాయలు ప్రతీ సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషికం అందచేయుటకు ఉపాధ్యాయులు పెదిరెడ్ల రాజు ప్రోత్సాహంతో పాఠశాల హెచ్ఎం కలుం అబ్బులుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లక్ష్మీనారాయణ,ఙ కిరణ్ బాబు, రామకృష్ణ, సుబ్బారావు, మొదలగువారు పాల్గొన్నారు

## రాజమండ్రి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో రెండు లెక్చరర్ గ్యాలరీలు ప్రారంభించిన ఎంపీ పురందేశ్వరి..



కోరుకొండ ఆగస్టు 20 (జీఎస్ బి వార్త) : రాజమండ్రి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నిర్మించిన రెండు లెక్చర్ గ్యాలరీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తో పాటు కూటమి నాయకులతో కలిసి రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి ప్రారంభించడం జరిగింది. అనంతరం నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించాము. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించాము.రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిలో విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు సుమారు ?8,000 కోట్లను కేటాయించింది. రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ నిర్మాణానికి సుమారు ?450 కోట్ల నుంచి ?465.75 కోట్ల వరకు వ్యయం చేయాలని నిర్ణయించింది. ప్రాధాన్యత క్రమంలో చేపట్టిన ఐదు మెడికల్ కాలేజీలతో పోలిస్తే రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే విద్యార్థులు కాలేజీలో చేరగా, సుమారు 500 మంది విద్యార్థులకు సరిపడే బాలుర, బాలికల హాస్టల్ సామగ్రి అందుబాటులో ఉంది. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు వైద్య విద్యను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మెడికల్ సీట్లను పెంచడం, నాణ్యమైన వైద్య విద్యతో పాటు మెరుగైన వైద్య సేవలను అందించడం ఎంతో అవసరం.ఈ సందర్భంగా విద్యార్థుల వసతి, భద్రత, కాలేజీ నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాము. సమీక్షలో గుర్తించిన సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాము.

## 112 కాల్ సద్వినియోగం చేసుకోవాలి

### గోకవరం ఎస్సై బి నాగమణి



గోకవరం ఆగస్టు 20 జీఎస్బి వార్త : గోకవరం మండలంలోని ఎక్కడ ఎటువంటి సమస్యలు వచ్చిన ముఖ్యంగా రాత్రి వేళలో ఆడవాళ్ళు తమ ఇంటికి వెళ్ళే సమయంలో అల్లరి మూకలు అడ్డుపడి ఈవ్ టీజింగ్ చేసిన అత్యవసరం గా 112 నెంబర్ కి కాల్ చేయాలని. ఎస్సై నాగమణి తెలిపారు. అలాగే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాత్రి వేళలో గస్తీ కాస్తున్నట్లు గోకవరంలో లాడ్జిల్లో నివసిస్తున్న వారు ఆధార్ ఐడెంటి కార్డ్స్ సంబంధించి లాడ్జి యజమానులు వారి యొక్క వివరాలు నమోదు చేయాలని ఎవరైనా సరే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి మీద తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు

## వేటమామిడి బేస్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన




అడ్డతీగల,(జీఎస్బి వార్త)ఆగస్టు 20: అడ్డతీగల పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటమామిడి బేస్ పాఠశాలలో గురువారం ఉదయం విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అడ్డతీగల సిఐ గజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ,గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఎం.గజేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే మహిళలను గౌరవించడం, సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం అలవర్చుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎటువంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను, లింక్‌లను నమ్మవద్దని,వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు,ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను అతివేగంగా నడపరాదని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాలకు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని సిఐ సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని అన్నారు.ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి,ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సిఐ ఎం.గజేంద్ర కుమార్ ఆకాంక్షించారు. మహిళలు,బాలికల భద్రతకు ఉపయోగపడే శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ధనసందీప్,ప్రిన్సిపాల్ మృదుహాసిని, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత పై పోలీసుల అవగాహన సదస్సు



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 20 : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఐ పి ఎస్ వారి ఆదేశాలు మేరకు మరియు కోత్తపేట డి.ఎస్.పి సుంకర మురళీమోహన్ ఉత్తర్వుల ప్రకారం ఈ రోజు రావులపాలెం రూరల్ సిఐ జస్త్ర విద్యాసాగర్ మరియు ఆత్రేయపురం SI S. రాము ఆధ్వర్యంలో అంకంపాలెం గ్రామం నందు శివ శివాని ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులతో అనుసంధాన కార్యక్రమం నిర్వహించినారు. సదరు కార్యక్రమంలో ఔశీఎవఅ ఖఅస జస్త్రఅశ్రీస ఝటవ్ఎ గురించి, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ మోసాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించి శక్తి యాప్ వినియోగించే విధానం గురించి వరించడం జరిగింది. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరాల నియంత్రణ కు అప్రమత్తతే కీలకమని సూచించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే CI గారి 9440796527 నెంబరుకు నేరుగా phone చేసి సంప్రదించవచ్చని కోరారు.

## టిడిఆర్ బాండ్ల కుంభకోణం నిందితులపై చర్యలు చేపట్టాలి

### శాసనసభలో ప్రస్తావించిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : గత వైసిపి ప్రభుత్వ హయాంలో కాకినాడ సిటీ నియోజకవర్గం నందు గత పాలకులు చేపట్టిన టిడిఆర్ బాండ్ల కుంభకోణం నిందితులపై చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు బుధవారం శాసనసభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో గత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాలపై టిడిఆర్ బాండ్లు పేరుతో సుమారు 660 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నారని, టిడిఆర్ బాండ్లు కుంభకోణంపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టడం జరిగిందని కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కావస్తున్న నేటి వరకు టిడిఆర్ బాండ్ల రూపంలో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగలేదని, ఇప్పటికైనా టిడిఆర్ బాండ్లు కుంభకోణం చేపట్టిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సమాధానం ఇస్తూ గతంలో కూడా టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై శాసనసభలో చర్చించడం జరిగిందని విజిలెన్స్ విచారణ కూడా చేపట్టడం జరిగిందని, త్వరలోనే నిందితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో ఘనంగా 'స్పేస్ క్విజ్ - 2026' గ్రాండ్ ఫినాలే



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : స్థానిక శ్రీనగర్‌లోని ఆదిత్య పాఠశాలలో విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన స్పేస్ క్విజ్ 2026" గ్రాండ్ ఫినాలే అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. పాఠశాల డైరెక్టర్ నల్లమిల్లి శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఫైనల్ పోటీల్లో విద్యార్థులు హోరాహోరీగా తలపడి తమ ప్రతిభను చాటారు. అంతరిక్షం, గ్రహాలు, ఉపగ్రహాలు, రాకెట్ ప్రయోగాలు, ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చురుగ్గా సమాధానాలు ఇచ్చి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీమతి నల్లమిల్లి శృతిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానమే కాకుండా సమకాలీన సైన్స్, సాంకేతిక అంశాలపై పట్టు అవసరమని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే అంతరిక్ష పరిశోధనలపై దృష్టి సారించి, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీ టి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంచడానికే ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి విజయ ఉమాపతి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు చక్కటి వేదికలని కొనియాడారు. కార్యక్రమం ముగింపులో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఆర్ బీ హెచ్ ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు "సంకల్ప్" మెటీరియల్ పంపిణీ



పిఠాపురం:(జీఎస్ బి వార్త) : పిఠాపురంలోని ఆర్ఆర్ బీ హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈఓ డా.జ్యోతుల రాంబాబు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా కార్యకలాపాలను పరిశీలించి, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల చదువుకు ఎంతో ఉపయోగకరమైన "సంకల్ప్" స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని పాఠ్యాంశాలను క్రమబద్ధంగా చదివి, పరీక్షలకు చక్కగా సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా డీఐఈఓ డా.జ్యోతుల రాంబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, లి"ప్రస్తుత సమయాన్ని సద్వినియోగం చేసుకొని సంకల్ప్ మెటీరియల్‌ను క్రమం తప్పకుండా చదవండి. పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి ఇది మీకు ఒక మంచి మార్గదర్శిగా ఉపయోగపడుతుంది. మీ భవిష్యత్తుకు ఈ పరీక్షలు ఎంతో కీలకం. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి" అని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డి.ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ, లి"విద్యార్థుల పరీక్షా సన్నద్ధతకు సంకల్ప మెటీరియల్ ఎంతో ఉపయోగకరం. డీఐఈఓ కళాశాలను సందర్శించి విద్యార్థులకు విలువైన సూచనలు ఇవ్వడంతో పాటు మెటీరియల్ అందించడం అభినందనీయం. విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని తీసుకొని ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి" అని అన్నారు. అలాగే విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్దేశించుకొని, పబ్లిక్ పరీక్షలను విజయానికి తొలి మెట్టుగా భావించి క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని ప్రిన్సిపల్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు రామకృష్ణ, డి.వి.వి. నాగేశ్వర్ రెడ్డి , శ్రీ కాశీ విశ్వనాథ్ , ఇ జె డేనియల్, చిన్నబ్బాయి, లలిత మేరీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే సినిమా థియేటర్ల లైసెన్స్ రద్దు:

### జేసీ అపూర్వ భరత్ హెచ్చరిక




కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించి, టికెట్లు మరియు తినుబండారాలను అధిక ధరలకు విక్రయించే సినిమా థియేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాటి లైసెన్సులను రద్దు చేస్తామని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) అపూర్వ భరత్ స్పష్టం చేశారు. గురువారం ఆయన రెవెన్యూ, అగ్నిమాపక, ఆహార భద్రత, తూనికలు-కొలతల శాఖల అధికారులతో కలిసి కాకినాడ పట్టణంలోని పద్మప్రియ థియేటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా థియేటర్‌లో టికెట్ల విక్రయాలు, క్యాంటీన్‌లో తినుబండారాల రేట్లు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడినా లేదా తినుబండారాలను ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం తాగునీరు అందుబాటులో ఉంచాలని, పారిశుధ్యాన్ని పక్కాగా పాటించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా అగ్నిమాపక అధికారి కృపావరం, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి. జితేంద్ర, ఆహార భద్రత, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణపై రాజకీయ పార్టీలతో ఈఆర్ఓ కేటీ సుధాకర్ సమీక్ష



కాకినాడ సిటీ ఆగస్టు 20 జి ఎస్ బి వార్త : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈఆర్ఓ కే.టి. సుధాకర్ కాకినాడ సిటీ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్ల వివరాల పరిశీలన, మ్యాపింగ్‌లో ఉన్న లోపాల సవరణ, ప్రత్యేక ప్రచార దినాల నిర్వహణపై రాజకీయ పార్టీల సహకారం కోరారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఆగస్టు 22, 23, 29, 30 తేదీలను ప్రత్యేక ప్రచార దినాలుగా ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు ఈఆర్ఓ తెలిపారు. ఈ నాలుగు రోజుల్లో ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధిత రాజకీయ పార్టీలు ఒక్కో బూత్ లెవల్ అసిస్టెంట్ ను నియమించి, బూత్ లెవల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, ఇతర ఎన్నికల సంబంధిత దరఖాస్తుల స్వీకరణలో బీఎల్ఏలు బీఎల్ఓలకు సహకరించాలని సూచించారు. ప్రత్యేక ప్రచార దినాలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని ఈఆర్ఓ విజ్ఞప్తి చేశారు. అనంతరం కాకినాడ సిటీ నియోజకవర్గంలో 261 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 1,798 ఓటర్ల వివరాల్లో మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో 106 మంది ఓటర్లకు మ్యాపింగ్ లేకపోగా, 1,692 మంది ఓటర్ల వివరాల్లో మ్యాపింగ్ అసమానతలు (డిస్క్రెపెన్సీలు) ఉన్నట్లు గుర్తించారు.ఈ వివరాలను సంబంధిత బీఎల్ఓలు పరిశీలించి, అవసరమైన చోట క్షేత్రస్థాయి ధృవీకరణ చేపట్టి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బీఎల్ఓ యాప్‌లో వివరాలను సరిచేయాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని ఈఆర్ఓ కే.టి. సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ కే అనిల్ కుమార్ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ కే గోవిందరాజు, ఏ ఈ ఆర్ వో లు ఏ తాతారావు కెవి కృష్ణారావు ఏ రామిరెడ్డి, కే శ్రీనివాస్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారం : ఎమ్మెల్యే చిన రాజప్ప

పెద్దాపురం, ఆగస్టు 20, జి ఎస్ బి వార్త : ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. నియోజకవర్గంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఆయన ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని వాటినుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందించిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామ, వార్డు స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారితో మమేకమై ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్,



నాయకులు మొయిళ్ళ కృష్ణమూర్తి, నూనె రామారావు, పాలకుర్తి శ్రీనుబాబు, పాలకుర్తి శ్రీనుబాబు, బదుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## బిజీ షెడ్యూల్లో తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రిస్తున్న రౌడీ హీరో.. రష్మిక స్పెషల్ పోస్ట్!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస పెట్టి సినిమాలు చేస్తూ బిజీగా మారిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రణబాలి, రౌడీ జనార్ధన్ సినిమా షూటింగ్లో బిజీగా ఉండగా.. సడన్గా ఆయన తల్లిదండ్రులతో కలిసి నిద్రిస్తున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఫోటోని అటు విజయ్ దేవరకొండ ఇటు రష్మిక పంచుకోవడం హాట్ టాపిక్ గా మారింది. ఇంత బిజీ షెడ్యూల్లో ఆయన తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రించడం చాలా చూడముచ్చటగా ఉంది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. అయితే సడన్గా ఇలా తల్లిదండ్రులతో కలిసి టైం స్పెండ్ చేయడానికి షూటింగ్స్ ఏమైనా ఆగిపోయాయా అంటూ కూడా తమ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయాన్ని రష్మిక, విజయ్ దేవరకొండ ఇద్దరు పంచుకున్నారు. తన తల్లిదండ్రులతో కలిసి నిద్రిస్తున్న ఫోటోని రష్మిక క్యాప్చర్ చెయ్యగా.. దానిని విజయ్ తన ఇన్స్టాగ్రామ్ లో పంచుకున్నారు. ఈ ఫోటోలో అతను తన తల్లిదండ్రుల మధ్య సౌకర్యంగా నిద్రిస్తున్నట్లు కనిపించాడు. ఫోటోతో పాటు విజయ్ ఇలా రాసుకు వచ్చారు." వర్షాల కారణంగా షూటింగ్ రద్దు అయ్యింది. అందుకే చిన్నప్పుడు నాకు ఇష్టమైన ప్రదేశంలో మా తల్లిదండ్రుల మధ్య ఈ మధ్యాహ్నం నేను హాయిగా నిద్రపోగలిగాను. ఇకపోతే రష్మిక మందన్న ఈ ఫోటో తీయడంతో ఆమెకు క్రెడిట్ కూడా ఇచ్చారు. అయితే ఈ విషయంపై రష్మిక కూడా తిరిగి కామెంట్ కూడా చేసింది. "మీరు గతంలో నేను తీసిన అన్ని ఫోటోలకి క్రెడిట్ ఇవ్వగలరా ? నేను మంచి ఫోటోలు తీస్తున్నానని అభిమానులకు చూపించాలి.. నా ఫోటోగ్రఫీ నైపుణ్యాలు ఎంత అద్భుతంగా ఉన్నాయో అభిమానులతో పంచుకోవాలి కదా " అంటూ రష్మిక జోడించింది. ఇకపోతే ఈ అందమైన కుటుంబ క్షణాన్ని అభిమానులు సైతం ఇష్టపడుతూ విజయ్ - రష్మిక మధ్య ప్రేమకి మరొకసారి మురిసిపోతూ అభిమానులు ఈ ఫోటోని సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. ఏది ఏమైనా రష్మిక తీసిన ఈ ఫోటో అభిమానులను బాగా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. రష్మిక మందన్న , విజయ్ దేవరకొండ విషయానికి వస్తే.. ఇదివరకే వీరిద్దరి కాంబినేషన్లో గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి రణబాలి అనే చారిత్రక నాటకంలో స్క్రీన్ పంచుకోబోతున్నారు. వివాహం తర్వాత తొలిసారి నటిస్తున్న సినిమా కూడా ఇదే కావడం గమనార్హం. 1854ల నాటి నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 11వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మరొకవైపు విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ అనే సినిమాలో నటిస్తుండగా.. అటు రష్మిక మందన్న మైసాతో పాటు మరికొన్ని చిత్రాలలో నటిస్తోంది. ఇక ప్రస్తుతం తన కాలికి సర్జరీ కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే.




## ఒకప్పుడు హీరోయిన్‌గా హవా.. ఇప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో స్పెషల్ అట్రాక్షన్‌గా!




ఒకప్పుడు హీరోయిన్ గా వరుస అవకాశాలతో బిజీగా ఉన్న పూర్ణ.. ఇప్పుడు తన కెరీర్‌ను మరో విధంగా ముందుకు తీసుకెళ్తున్నారు. లీడ్ రోల్స్‌తో పాటు కీలక పాత్రలు చేస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ప్రస్తుతం భారీ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్, ప్రత్యేక ప్రదర్శనలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ముఖ్యంగా ఇద్దరు సూపర్‌స్టార్ల సినిమాల్లో వరుసగా కనిపించడం ఆమెకు సంబంధించిన కొత్త డిస్కషన్‌కు కారణమవుతోంది. మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన గుంటూరు కారం సినిమాలో పూర్ణ కుర్చీ మడతపెట్టి సాంగ్ లో సందడి చేసిన విషయం తెలిసిందే. సినిమాలో ఆమె కనిపించే టైమ్ లిమిటెడ్ అయినప్పటికీ, ఆ సాంగ్‌లో ఆమె ఎనర్జిటిక్ మూవ్స్ ఆడియన్స్ ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దీంతో పూర్ణకు మరోసారి మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో ఒక స్పెషల్ సాంగ్ ద్వారా కూడా తన ఉనికిని బలంగా చాటుకోవచ్చని ఆమె ఆ సాంగ్‌తో చూపించారు. ఇప్పుడదే తరహాలో మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో పూర్ణ సందడి చేయబోతున్నారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న జైలర్2 లోని ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ప్రోమో తాజాగా ఆసక్తిని పెంచింది. ఈ ప్రోమోలో పూర్ణ ఎనర్జిటిక్ డ్యాన్స్ హైలైట్‌గా కనిపించింది. ఫుల్ సాంగ్ ఆగస్ట్ 21న రిలీజ్ కానుండటంతో మెయిన్ సాంగ్ లో ఆమెకు ఎంత ప్రాధాన్యత ఉంటుందనే ఆసక్తి నెలకొంది. ఇక్కడ ఇంట్రెస్టింగ్ విషయమేంటంటే, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ వంటి ఇద్దరు స్టార్ హీరోల భారీ సినిమాల్లో పూర్ణ స్పెషల్ ఎట్రాక్షన్‌గా కనిపించడం. సాధారణంగా స్పెషల్ సాంగ్స్‌లో కనిపించే నటీనటులకు స్క్రీన్ టైమ్ లిమిటెడ్‌గానే ఉంటుంది. కానీ కొన్ని నిమిషాల నిడివిలోనే ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేయడం, ఆ స్పెషల్ సాంగ్‌కు మరింత ఎనర్జీని తీసుకొచ్చి దాన్ని ఇంకా స్పెషల్ గా మార్చడం కీలకం. ఈ విషయంలో పూర్ణ తనదైన స్టైల్‌ను చూపిస్తున్నారు. అయితే జైలర్2 ప్రోమోలో పూర్ణతోనే ఎంట్రీ సీక్వెన్స్‌ను హైలైట్ చేయడం వెనుక కారణమేంటి? సాంగ్‌లోని ఎనర్జీని పెంచే కీ ఎలిమెంట్‌గా ఆమెను ఉపయోగించారా? అనే ప్రశ్నలు ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఫుల్ సాంగ్ రిలీజైతే దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. మొత్తానికి హీరోయిన్‌గా ఒక దశలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూర్ణ, ఇప్పుడు స్టార్ హీరోల భారీ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. స్క్రీన్ టైమ్ కంటే స్క్రీన్‌పై కనిపించినప్పుడు కలిగే ఇంపాక్ట్‌నే ముఖ్యంగా మార్చుకుంటూ.. కెరీర్‌లో ఆమె కొత్త ఫేజ్‌ను కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోంది.

## భాగ్యశ్రీ బోర్‌సే క్యూట్ సెల్ఫీ వీడియో..

టాలీవుడ్‌కి 'మిస్టర్ బచ్చన్' సినిమాతో పరిచయమైన నార్త్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్‌సే తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక సెల్ఫీ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. సంప్రదాయబద్ధమైన గోల్డెన్ చీర, ఎత్నిక్ జ్యువెలరీతో మెరిసిపోతూ ఉన్న ఈ వీడియోలో ఆమె చూపించిన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు. "నన్ను మీరందరూ బంగారం అని పిలిచిన ప్రతిసారి నేను ఇలాగే ఫీల్ అవుతాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. 'బంగారం' క్యాప్షన్‌తో నెటిజన్ల మనసులు దోచిన భామ: తెలుగులో 'బంగారం' అంటే పసిడి అని అర్థమే కాకుండా, ఎంతో ఇష్టమైన వారిని 'ప్రేమగా, ముద్దుగా' పిలుచుకునే పదం. ఆ విషయాన్ని గుర్తుచేస్తూ భాగ్యశ్రీ చేసిన ఈ పోస్ట్ పై నెటిజన్లు, అభిమానులు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక నిజంగానే నువ్వు బంగారంలా మెరిసిపోతున్నావంటూ ఆమె అందాన్ని, చిరునవ్వును తెగ పొగిడేస్తున్నారు. ప్రారంభంలో ఫ్లాపులు ఇచ్చినా క్రేజ్ తగ్గలే: భాగ్యశ్రీ బోర్‌సే టాలీవుడ్ ఎంట్రీ అంత ఆశాజనకంగా సాగలేదు. మొదటి సినిమా 'మిస్టర్ బచ్చన్' బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ పరిచింది. ఆ తర్వాత వచ్చిన 'కాంత', 'ఆంధ్రకింగ్ తాలూకా' సినిమాలు డీసెంట్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. ఇక అందం, అభినయం రెండూ ఉన్నప్పటికీ సరైన హిట్ పడకపోవడంతో ఆమె కెరీర్‌పై కొంత నిరాశ అలముకుంది. 'లెనిన్'తో గ్రాండ్ సక్సెస్.. 100 కోట్ల క్లబ్‌లో అడుగు: అయితే అఖిల్ అక్కినేని హీరోగా వచ్చిన 'లెనిన్' సినిమా భాగ్యశ్రీ జాతకాన్ని పూర్తిగా మార్చేసింది. చాలా కాలంగా సరైన హిట్ లేక ఇబ్బంది పడుతున్న అఖిల్‌కు, భాగ్యశ్రీకి ఈ చిత్రం మైండ్ బ్లావింగ్ సక్సెస్ అందించింది. ఇక బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త రికార్డులను సృష్టించింది. ఈ విజయంలో భాగ్యశ్రీ పాత్ర ఎంతో కీలకంగా నిలిచింది. భారతిగా నటనకు విమర్శకుల ప్రశంసలు : 'లెనిన్' సినిమాలో భారతి అనే పాత్రలో భాగ్యశ్రీ జీవించేసింది. ఫస్ట్ హాఫ్‌లో లవ్ సీన్స్, ఇంటర్వెల్ ముందు బరువైన ఎమోషన్స్, సెకండాఫ్‌లో హోమ్లీ లుక్, క్లైమాక్స్‌లో ఇచ్చే ట్విస్ట్.. ఇలా కథను ఆమె పాత్ర చుట్టూనే దర్శకుడు మురళికిషోర్ అబ్బూరు తిప్పారు. ఇక ఆమెను కథానాయికగా ఎంచుకోవడం ద్వారా చిత్రబృందం సరైన నిర్ణయం తీసుకుందని మూవీ లవర్స్ కొనియాడారు. వరుస ఫ్లాపులతో ఇబ్బంది పడినా, సరైన హిట్ పడితే తన సత్తా ఏంటో చూపిస్తానని భాగ్యశ్రీ బోర్‌సే నిరూపించింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిన ఈ బంగారం, రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద ప్రాజెక్టులతో టాలీవుడ్‌ను ఏలాలని ఆశిద్దాం.



## రవితేజ ఫ్యాన్స్ ఎదురు చూపులకు తెర పడేనా?




రవితేజ 'ఇరుముడి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఈ ఏడాది ఆరంభంలో భారీ అంచనాల నడుమ విడుదలైన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి తో రవితేజ నిరాశ పరిచాడు. రవితేజ మార్క్ ఎంటర్‌టైనర్ ఆ సినిమాలో ఉంటుందని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. రవితేజ అభిమానులు గత నాలుగు ఏళ్లుగా సాలిడ్ కమర్షియల్ హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'ధమాకా' స్థాయి విజయం మళ్లీ ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తున్న అభిమానులకు 'ఇరుముడి' సినిమాపై చాలా ఆశలు ఉన్నాయి. దర్శకుడు శివ నిర్వానపై అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. ఆయన గత చిత్రాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఇరుముడి ప్రకటించినప్పటి నుంచి పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతూ వచ్చింది. సినిమా విడుదల సమయానికి ఆ పాజిటివ్ బజ్ మరింతగా పెరిగింది. రవితేజ అభిమానుల ఎదురు చూపులతో... అయ్యప్ప మాల చుట్టు తిరుగుతూనే, తండ్రి-కూతురు బాండింగ్‌ను చూపించే విధంగా ఈ సినిమా ఉంటుందని ట్రైలర్‌ను చూస్తే అర్థం అయింది. అదే సమయంలో మాస్ ఎలిమెంట్స్ పుష్కలంగానూ ఉండబోతున్నట్లు ట్రైలర్‌లో చూపించారు. ఇరుముడి సినిమాతో రవితేజ అభిమానులు కోరుకునే కమర్షియల్ బ్లాక్ బస్టర్ హిట్ దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయంను సినీ విశ్లేషకులు సైతం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో మంచి కంటెంట్‌తో వచ్చిన సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు, సెంటిమెంట్ టచ్, భక్తి సైతం ఈ సినిమాలో ఉండబోతున్న నేపథ్యంలో తప్పకుండా ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు, సోషల్ మీడియాలో కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శివ నిర్వాన దర్శకత్వంలో ఇరుముడి.. రవితేజ అయ్యప్ప స్వామి మాలకు సంబంధించిన సన్నివేశాలు ఎలా ఉంటాయా అనే ఆసక్తి సైతం అభిమానుల్లో ఉంది. సాధారణంగా ఆయన పాత్రలు చాలా జోష్‌తో, మాస్ మసాలా ఎలిమెంట్స్ కలిగి ఉంటాయి. అలాంటి హీరో అయ్యప్ప మాల ధరించిన పాత్రలో ఎలా నటించి ఉంటాడు అనేది అందరిలోనూ ఆసక్తి నెలకొంది. రవితేజ ఈ సినిమాలో పదేళ్ల కూతురుకు తండ్రి పాత్రలో కనిపించబోతున్నాడు. అంటే కాస్త పెద్ద వయసు వ్యక్తి పాత్ర అన్నట్లుగా చెప్పుకోవచ్చు. అందుకు తగ్గట్లుగా ఆయన మేకోవర్‌ను దర్శకుడు శివ నిర్వాన డిజైన్ చేశాడు. రవితేజ మాస్ ఇమేజ్‌ను దర్శకుడు శివ నిర్వాన సెన్సిబులిటీతో ఎలా మ్యాచ్ చేశాడు, రెండు ఎలా కలిశాయి అనేది సైతం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు ముఖ్యంగా ట్రైలర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచాయి అనడంలో సందేహం లేదు. రవితేజ-శివ నిర్వాన ఇరుముడి మూవీ రిలీజ్.. మైత్రి మూవీ మేకర్స్ ఈ మధ్య కాలంలో వరుసగా మంచి సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ సినిమాతో మరో విజయం వారి ఖాతాలో పడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయం బాక్సాఫీస్ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 21న తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కాబోతున్న ఇరుముడి సినిమాకు అడ్వాన్స్ బుకింగ్ భారీగా జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. బుక్ మై షో లో ఇరుముడి ట్రెండ్ అవుతుందని, గంటకు వేల సంఖ్యల్లో టికెట్లు బుక్ అవుతున్నట్లుగా సోషల్ మీడియాలో రవితేజ అభిమానులు, మీడియా వారు స్క్రీన్ షాట్స్ షేర్ చేస్తున్నారు. రవితేజ సినిమాకు గత కొంత కాలంగా దక్కని భారీ ఓపెనింగ్ కలెక్షన్స్ ఇరుముడికి దక్కబోతున్నట్లుగా అభిమానులు బలంగా విశ్వసిస్తున్నారు. రేపు విడుదల కాబోతున్న రవితేజ ఇరుముడి ఫ్యాన్స్ సూపర్ హిట్ ఆశల ఎదురు చూపులకు తెర దించేనా చూడాలి.

## ఎరుపెక్కిన బుట్టబొమ్మ వయ్యారం




-బుట్టబొమ్మ- పూజా హెగ్డే గ్లామర్, స్టైల్ కంటెంట్ గురించి పరిచయం అవసరం లేదు. నేటితరంలో జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటున్న మేటి కథానాయిక. ఫ్యాషన్ సెన్స్ పరంగాను అందనంత ఎత్తులో ఉంది. తాజాగా ఈ బ్యూటీ ధరించిన ఎరుపు రంగు డిజైనర్ చీరలో తన అందచందాలను వర్ణించడానికి కుర్రకారు పోయెట్రీకి అలవాటు పడుతున్నారు. బహుశా కాళిదాసే మళ్లీ పుట్టుకురావాలేమో అనిపించేలా ఆ అందం అంతగా యూత్ ని ఆకర్షిస్తోంది. పూజ అందాన్ని వంద రెట్లు ఎలివేట్ చేయడానికే ఈ ప్రత్యేక డిజైనర్ డ్రెస్ ని రూపొందించారని ఎవరైనా అంగీకరించాల్సిందే. ఈ స్పెషల్ రెడ్ హాట్ డిజైనర్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఈ అద్భుతమైన గ్లామరస్ పోస్ట్‌కు వెనుక ఒక ప్రత్యేకమైన వేడుక కూడా ఉంది. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో -పబ్లిక్ అడ్వొకేట్ ఫర్ ది సిటీ ఆఫ్ న్యూయార్క్- ద్వారా తనకు అరుదైన పురస్కారం-గౌరవం దక్కిన సందర్భంలో పూజా హెగ్డే ఈ రెడ్ శారీ లుక్‌లో మెరిసారు. ఈ అవార్డు అందుకోవడంపై తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.. లభించిన గౌరవానికి వినమ్రంగా కృతజ్ఞతలు తెలుపుతూ.. ఇకపై మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతానని పూజా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు. న్యూయార్క్ గాలా వేడుకలో తీసిన ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రత్యక్షమవ్వగానే లైకులు, కామెంట్ల వర్షం కురిసింది. పూజ తల్లి లతా హెగ్డే ఈ పోస్ట్‌పై స్పందిస్తూ --నీ గురించి చాలా గర్వంగా ఉంది డార్లింగ్-- అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పలువురు సినీ ప్రముఖులు, రచయితలు, పరిశ్రమ వర్గాలు బుట్టబొమ్మ సాధించిన విజయాన్ని అభినందిస్తూ.. ఆ ఎరుపు రంగు చీరలో ఎలిగెంట్ లుక్స్ - స్టైల్‌ను విపరీతంగా ప్రశంసించారు. సాధారణ నెటిజన్లు, అభిమానులు అయితే బుట్టబొమ్మ రాయల్ లుక్‌కి పూర్తిగా ఫిదా అయిపోయారు. --న్యూయార్క్‌లో ఎరుపు రంగు సొగసు-- అంటూ కామెంట్లు పెడుతూ తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఒక్కో ఫోటోలో ఒక్కో విధమైన సౌందర్యం ఉట్టిపడుతోందని.. తన ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఫ్యాన్స్ కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్లోబల్ వేదికపై భారతదేశ గ్లామర్‌ను, నటప్రతిభను ఆవిష్కరిస్తూ పూజా హెగ్డే సాధిస్తున్న ఈ విజయాలు తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ స్థాయి గౌరవాలు.. మరోవైపు నెటిజన్లను కట్టిపడేసే హాట్ లుక్స్‌తో బుట్టబొమ్మ కుర్రకారు కలల రాణిగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇటీవల యూరఫ్ పర్యటన ముగించిన పూజా తదుపరి సినిమాలపై దృష్టి సారించనుంది. పూజా నటించిన జననాయగన్ ఇటీవలే విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. తదుపరి హారర్ మూవీ కాంచన 4 లో నటిస్తోంది. అలాగే శ్రీశ్రీ అనే మరో చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉంది.

## గ్లామర్ డోస్ ఓవర్ లోడెడ్.. సెగలు పుట్టిస్తున్న అర్జున్ రెడ్డి బ్యూటీ!

షాలినీ పాండే.. అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకొని కుర్రకారు డ్రీమ్ గర్ల్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఈమెకు ఇది తొలి తెలుగు చిత్రం అయినా.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. పైగా ఈ సినిమాలో విజయ్ దేవరకొండ, షాలిని పాండే కెమిస్ట్రీ కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా రౌడీ హీరోకి స్టార్ స్టేటస్ ను అందించిందని చెప్పవచ్చు. అలాంటి ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న షాలిని పాండే మహానటి సినిమాలో కూడా కీలకపాత్ర పోషించింది. కెరియర్ తొలినాళ్లలో సాంప్రదాయంగా నిండుగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకున్న షాలినీ పాండే.. ఎన్టీఆర్ కథానాయకుడు, 118 , ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం ఇలా పలు చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరించింది. ఇకపోతే తెరపై చాలా సాంప్రదాయంగా కనిపిస్తూ అందరిని మెప్పిస్తున్న ఈమె సోషల్ మీడియాలో మాత్రం టూ గ్లామర్ గా కనిపిస్తూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది.. చిట్టి పొట్టి బట్టలతో గ్లామర్ వలకబోస్తూ సోషల్ మీడియాలో మంట రాజేస్తోంది అని చెప్పవచ్చు. అందులో భాగంగానే తాజాగా సెల్ఫీ ఫోజులతో కిర్రాక్ లుక్ తో కుర్ర కారు గుండెల్లో సెగలు పుట్టించింది. బ్లాక్ స్లీవ్ లెస్ మినీ క్రాప్ టాప్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్ లో షార్ట్ టాప్ ధరించి గ్లామర్ అందాలను హైలెట్ చేసేలా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ముఖ్యంగా సెల్ఫీ ఫోజులు ఇస్తూ పంచుకున్న ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈమె ఫోటోలు చూసి నెటిజన్స్ రకరకాల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గ్లామర్ ఓవర్ లోడెడ్ అన్నట్టుగా షాలిని పాండే షేర్ చేసిన ఈ ఫోటోలు మాత్రం తెగ వైరల్ అవుతున్నాయి అనడంలో సందేహం లేదు. ూశ్రీంశీ =ముఱ - రవితేజ ఫోకస్ మారిందా? 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్లోని జబల్పూర్ లో జన్మించింది. అక్కడే గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ నుండి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని పాండే ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం నుండి నాటకాలలో నటించడం ప్రారంభించింది. ముఖ్యంగా నటనపై ఆసక్తితో నాటకాలలో చేస్తున్న సమయంలో 2017 లో అర్జున్ రెడ్డి అనే తెలుగు చిత్రంలో ఈమెకు అవకాశం లభించింది. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో విడుదలైన ఈ చిత్రాన్ని భద్రకాళి పిక్చర్స్ పతాకం పై విడుదల చేశారు. రాహుల్ రామకృష్ణ, గోపీనాథ్ భట్ , కమల్ కామరాజు, కాంచన, జియా శర్మ, సంజయ్ స్వరూప్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ముఖ్యంగా తెలుగు రాకపోయినా ఈ సినిమాలో తన పాత్రకు తానే స్వయంగా తెలుగు డబ్బింగ్ చెప్పుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. అలా మొత్తానికైతే ఎప్పటికప్పుడు తన టాలెంట్ తో ఆకట్టుకుంటున్న శాలిని పాండే ఇప్పుడు సరైన అవకాశం కోసం ఎదురు చూస్తోంది.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Russian Strikes Kill 9 in Kyiv, Surrounding Region

KYIV: Russian bombardments killed at least nine people and wounded dozens in Ukraine's capital and its surrounding region overnight, authorities said on Thursday. The foes have ramped up long-range attacks in recent months, driving up the civilian death toll on both sides in the four-and-a-half-year war. The massive missile attack on Kyiv struck residential areas and warehouses, Kyiv Mayor Vitali Klitschko wrote on Telegram Thursday. A medical facility and an educational institution were also damaged, according to the city's military administration. Klitschko later said the death toll in the capital had risen to eight and that 33 people had been wounded. An attack in the Brovary district of the broader Kyiv region killed one man and wounded another, Kyiv regional governor Tymur Tkachenko said. "One industrial facility has been damaged. All relevant services are on site, working to extinguish the fire," he added. Ukraine's air force had warned of Russian "Kalibr" missiles in the vicinity of the village of Kagarlyk within the Kyiv region, heading towards the capital. The attacks also prompted security responses in neighbouring NATO member states. Poland's military command said it had mobilised aircraft and activated air defences aimed at protecting Polish airspace, particularly in areas bordering Ukraine. Romania's defence ministry said radar systems detected aerial targets near the Ukrainian border overnight, prompting the scrambling of two Spanish fighter jets deployed on NATO missions and a Romanian air force helicopter. The ministry said a drone entered Romanian airspace near Galati before crashing in an unpopulated area in Tulcea county. Russia also reported a large Ukrainian drone attack. Moscow's Mayor Sergei



Sobyanin said 250 drones had flown toward the Moscow region between Wednesday night and Thursday morning, with most destroyed at a significant distance from the capital itself. "Twenty-eight drones were destroyed in the Moscow region," Sobyanin added. While Kyiv has faced near-nightly attacks, Ukraine has also escalated its retaliatory strikes on Russia in recent months, in part to attempt to pressure Moscow into coming to the negotiating table to end Europe's deadliest conflict since World War II.

## India Beat Pakistan 5-3 in Men's Hockey World Cup



Amstelveen: Skipper Harmanpreet Singh and Abhishek scored a brace each to help India beat archrivals Pakistan 5-3 in their final Pool D match of the FIH Men's Hockey World Cup here on Wednesday. Harmanpreet struck twice from two penalty corners in the fifth and 21st minutes, while Abhishek's two fine field goals came in the 11th and 24th minutes. Vice-captain Hardik Singh also scored from a penalty stroke in the 35th minute. Pakistan scored through Hannan Shahid (22nd, 46th) and Sufyan Khan (24th) to reduce the margin.

## Ecuador Intel Chief, Five Americans Killed in Kenya Helicopter Crash

NAIROBI: Ecuador's intelligence chief and five US citizens died when a tourist helicopter crashed in central Kenya on Wednesday, killing all seven people on board, officials said. The accident happened Wednesday morning in Samburu County, north of the capital Nairobi, according to the Kenya Civil Aviation Authority (KCAA). The aircraft had departed from the Loisaba wildlife reserve. Images shared by the Kenya Red Cross on X in the afternoon showed a crash site in flames. It said difficult terrain hampered rescue operations.

"There were seven people on board the helicopter, one pilot and six passengers," Fredrick Kabunge, director of the Aircraft Accident Investigation Department (AAID), told AFP, confirming that no one had survived. Contacted by AFP Wednesday evening, Samburu County police chief David Nkoroi said "operations have been suspended until tomorrow because of darkness and the complex nature of the ground and the scene of the crash."

Ecuador's Transport Minister Roberto Luque said the Latin American nation's intelligence chief Michele Sensi-Contugi and his wife were among those killed. "Today Michele and Stephany left us too soon. Thinking of their family, especially their children and parents," Luque wrote on X. Sensi-Contugi, 42, is a former businessman appointed as head of Ecuador's National Intelligence Center in 2024.

He was a close associate of Ecuador's right-wing President Daniel Noboa, who has made his country a key US partner in Washington's renewed combat against drug cartels. A US State Department spokesperson said that five American citizens died in the crash, without providing their identities. Spanish-language broadcaster Telemundo however announced that one of its senior managers in Florida, Jose Alberto Suarez, had died in the crash.

"We are heartbroken to learn the tragic news that Jose was killed in a helicopter accident in Kenya," said a statement by Cesar Conde, newsgroup chairman of parent-company NBCUniversal, and two other executives. "Jose



was an exceptional colleague who cared deeply about his teams, the communities they served and the important role our stations play in people's lives." Kabunge said the "helicopter was transporting tourists for a scenic flight". In a video shared on X, black smoke could be seen billowing into the sky at the foot of Mount Ololokwe, where the crash occurred. Mount Ololokwe is a sacred mountain for the Samburu people, its summit rising 2,000 metres (6,560 feet) above sea level, and it is a popular hiking destination. Companies offer helicopter flyovers. The cause of the crash has not yet been established, with KCAA saying investigations were underway. In March, a helicopter crash in western Kenya killed six people, including a member of parliament.

## Major Fire Breaks Out At Recycling Facility in South-east London

A major fire broke out at a recycling facility in Landmann Way, South Bermondsey, close to South-east London, severely damaging the site and causing disruption across nearby rail routes. This is the second incident reported two months after a major fire at the same site in June. As per reports, around 15 fire engines and 100 firefighters from the London Fire Brigade were called on Monday after nearly 50 tonnes of household waste caught fire. Crews worked through the night to prevent the blaze from spreading further. The fire was brought under control shortly after 2 am on Wednesday, while firefighters remained at the scene to put out remaining pockets of fire. Meanwhile, rail services into London Bridge from New Cross were cancelled, delayed or revised. Destinations affected by the closure include Highbury & Islington, New Cross, Battersea Park, Clapham Junction, Crystal Palace, West Croydon, and also between Dalston Junction and New Cross. Further details are awaited.



## Former Runner-Up Aneesh Names Sanju Samson as Dream Contestant for Bigg Boss Malayalam 8




Bigg Boss Malayalam Season 8 is officially set to hit small screens in just a few weeks. With each passing day, the buzz is growing stronger as fans actively watch Bigg Boss Agnipareeksha. Do you remember commoner contestant Aneesh, the first runner-up of last season? When Aneesh was asked whom he would like to see in the Bigg Boss house, his answer pointed to a nearly impossible candidate. Aneesh told a leading tabloid, "I know the chances of him being part of the show are impossible, but I would still love to see Sanju Samson in Bigg Boss. He is the pride of Kerala and has brought immense glory to Indian sports. I am eager to see what a talented sportsperson like him could bring to the show and how viewers in Kerala would respond to his presence. I also hope the state's sports sector receives a boost, with recognition extending beyond cricket and football to other disciplines as well. If a sportsperson enters the show, it could truly make a positive difference." Who wouldn't love to see Sanju Samson on the show? As excitement builds, actress Neena Kurup, Sandhya of Cook With Comedy fame, and Aneesh Ravi are among the probable contestants for Bigg Boss Malayalam Season 8. The show is all set to launch on September 6.

## Don't Daydream About My Jawani Or Bedroom: Kangana Hits Back At Ramdev



Actor and BJP MP Kangana Ranaut has launched a sharp attack on yoga guru Baba Ramdev after he criticised her remarks describing some young people and protesters as "Generation Gutter". Responding to Ramdev on Instagram Stories on Wednesday, Kangana said, "Baba ji don't day dream about my jawani or bedroom," while accusing him of making personal remarks about her.

The exchange follows a controversy that began last month when Kangana described some young women and protesters as "Generation Gutter" and accused them of misusing their freedom. Her remarks drew criticism, including from Ramdev, who questioned her background while commenting on the statement.

## CAZRI Tourism Park Protects Endangered Species



JODHPUR (RAJASTHAN): The Agri-Eco Tourism Park maintained by ICAR-CAZRI (Central Arid Zone Research Institute) of Jodhpur in Rajasthan is transforming the region's deserts to fertile lands through its research programmes for the past seven decades. The park is protecting/growing 150 plant species, medicinal plants, cacti and succulents, fruit plant, plants of Mexican origin, perennial grasses, ornamental shrubs, perennial grasses, ornamental shrubs, fibre and natural gum resin plants and running the park in 8 hectares, distributed into 32 blocks. There exist endangered and medicinally important plant species such as Commiphora Wightii (Guggu), Withania Coagulans (Paneerbandh) and Sarcostemma acidum (Somlata) and plants of economic importance such as Haloxylon stocksil (Khara Lana) and Capparis decidua (Ker). The sand dune block provides an overview of the checkerboard technique of sand dune stabilization developed by the institute and a 'know-your-soil' section in the park consists of soil profiles brought from different parts of the country to educate visitors about different soil types, their nature and properties. The park remains open for the general public and guided tours are conducted for groups. Senior scientist of CAZRI, Saurabh Swami, said that more than 15,000 persons have visited AETP during the past 2-5 years. These included farmer groups, students, agriculture, forestry, horticulture and management faculties of different state agricultural universities, trainee forest officers from different states, entrepreneurs and ordinary individuals. Swami said seven endangered species are being protected and grown in the park. The Press Information Bureau recently arranged a media tour to the CAZRI plant, which occasioned a closer understanding of the institute's activities. The institute's project monitoring and evaluation head PC Maharana said the institute has done pioneering research on combating desertification through sand dune stabilization and shelter-belt plantations, devising suitable technology for stabilizing sand dunes. This included fencing, protecting the dune area, establishing micro-wind breaks and planting of adapted bushwood material. The institute's recommendations for shelterbelt plantations for reducing sand movement are well-recognised. Planting of shelterbelts has been done with Neem, Israeli Babool and Desi Babool trees that reduce wind speed by 20 to 30 per cent and consequently wind-induced erosion by about 50 per cent. This also results in conservation of soil moisture and nutrients. The technology has been adopted for areas stretching 400 km in western Rajasthan and this, at many places, provided a micro-environment for practising agriculture. Acting director of CAZRI, Suresh Pal Singh Tanwar, said CAZRI established in 1952 at Jodhpur in Rajasthan, aimed at arresting rapid desertification of north-west Rajasthan and protecting the national capital from sand storms. It has now been instrumental in turning the region into an emerging economy. CAZRI, he said, replicates the role of the CommonWealth Scientific and Industrial Research Organisation of Australia. It has achieved its primary objective of controlling desertification and helped in increasing the irrigated area for the farming and allied sectors. Tiwari said the institute has developed several new varieties of crops, grasses and horticulture crops including CZP9802 and CZ-IC 923 of pearl millet, Maru guar of cluster bean, CAZRI Moth bean, Maru Kulthi of horse gram, CAZRI 75, CAZRI358, and CAZRI 2178, which are giving sustainable livelihood to the farming community in Rajasthan. He felt that in the time of El Nino, Andhra Pradesh can also adopt CAZRI's judicial use and conservation of water to save crops.

## చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించి గుండెని ఆరోగ్యంగా ఉంచే



శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగే కొద్దీ సమస్యలు పెరుగుతాయి. అదనపు కొవ్వు రక్త నాళాల్లో పేరుకుపోతే అది గుండె పని తీరుపై ప్రభావం చూపిస్తుంది. ఆరోగ్యంగా ఉండే కణాలు కూడా దెబ్బ తింటాయి. అయితే..కొలెస్ట్రాల్ తగ్గించుకోడానికి మందులు మాత్రమే పరిష్కారం కాదు. ఆహారం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని రకాల ఆహార పదార్థాలతో సహజంగానే కొలెస్ట్రాల్ తగ్గించుకోవచ్చు. అలాంటి ఓ నాలుగు పండ్ల గురించే ఇప్పుడు చెప్పుకోబోతున్నాం. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే చాలు. కొలెస్ట్రాల్ చాలా సులువుగా కరిగిపోతుంది. తద్వారా గుండె కూడా పదిలంగా ఉంటుంది.

ఫ్రూట్స్ తింటే కొలెస్ట్రాల్ ఎలా తగ్గుతుందన్న డౌట్ వస్తుండొచ్చు. కానీ..ఆ పండ్లలో ఉండే కొన్ని రకాల పోషకాలు, గుణాలు కొవ్వుని కరిగించేస్తాయి. ముఖ్యంగా ఫైబర్ అధికంగా ఉండే పండ్లు కొలెస్ట్రాల్ ని తగ్గించడంలో ఉపయోగపడతాయి. వీటిలో విటమిన్స్,యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉంటే అవి గుండెని పదిలంగా కాపాడతాయి. పండ్లలో ఉండే ఫైబర్ వల్లే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. అదనపు కొవ్వుని కరిగించడంలో ఇదే కీలకంగా పని చేస్తుంది. దీన్ని సాల్యుబుల్ ఫైబర్ అంటారు. ఈ ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగ్గా ఉంచుతుంది. చాలా సులువుగా కొవ్వుని కరిగించి బయటకు పంపించడంలో తోడ్పడుతుంది. తద్వారా టాక్సిన్స్ కూడా బయటకు వెళ్లిపోతాయి.

**సిట్రస్ పండ్లు** : ఈ లిస్ట్ లో మొట్టమొదట చెప్పుకోవాల్సింది ఈ పండ్ల గురించే. సిట్రస్ ఎక్కువగా ఫ్రూట్స్ వల్ల కొవ్వు చాలా వేగంగా కరిగిపోతుంది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ, ద్రాక్ష, నిమ్మకాయలో సిట్రస్ ఎక్కువగా ఉంటుంది. అయితే..ఇవన్నీ కేవలం రోగనిరోధక శక్తిని పెంచడానికి మాత్రమే ఉపయోగపడతాయని అనుకుంటారు. కానీ కొలెస్ట్రాల్ ని తగ్గించడంలోనూ ఇవి తోడ్పడతాయి. వీటిలో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ అంటే కొలెస్ట్రాల్ లెవెల్స్ ని తగ్గిస్తుంది. అయితే..నారింజలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటుంది. ఇవి యాంటీ ఆక్సిడెంట్స్. ఇవి కూడా కొలెస్ట్రాల్ ని కరిగిస్తాయి. ఇక ద్రాక్షల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ కూడా ధమనులు కుచించుకుపోకుండా చూస్తాయి. రక్త సరఫరా బాగుండేలా తోడ్పడతాయి. అదే విధంగా ఇన్ ఫ్లమేషన్ ని తగ్గిస్తాయి. రోజూ నారింజ రసం లేదా ద్రాక్ష పండ్ల రసం తీసుకుంటే కొవ్వు కరుగుతుంది.

**యాపిల్స్** : ఒక్క యాపిల్ తింటే చాలు ఆరోగ్యంగా ఉండవచ్చు. అసలు డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనే ఉండదని చెబుతుంటారు. అలా చెప్పడానికి ఓ కారణం ఉంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో యాపిల్స్ చాలా బాగా పని చేస్తాయి. యాపిల్ లో కొలెస్ట్రాల్ ని కరిగించే గుణం ఉన్న పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది చాలా సులభంగా జీర్ణం కావడంతో పాటు గుండెని సేఫ్ గా ఉంచుతుంది. రెగ్యులర్ గా యాపిల్ తింటే చెడు కొవ్వు ఎంతో త్వరగా కరిగిపోతుంది. ఇప్పటికే ఈ విషయాన్ని పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. ఇక వీటిలో ఉండే పాలీఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇన్ ఫ్లమేషన్ తగ్గించడంలో తోడ్పడతాయి. సలాడ్స్ లో యాపిల్ చేర్చుకుంటే మంచిది. ఓట్స్ తో పాటుగా యాపిల్ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

**అవకాడో** : మిగతా పండ్లతో పోల్చి చూస్తే అవకాడో రుచే వేరు. మెదడు చురుగ్గా ఉండాలన్నా, గుండె ఆరోగ్యంగా ఉండాలన్నా ఈ పండ్లను తినాలి. ఇప్పుడు చాలా మంది వీటిని తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలుంటాయి. ఇవి గుండెకి మంచి చేస్తాయి. శరీరంలో మంచి కొవ్వుని పెంచడంలో తోడ్పడతాయి. ఇదే సమయంలో చెడు కొవ్వుని కరిగిస్తాయి. రోజూ అవకాడో పండుని డైట్ లో యాడ్ చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవెల్స్ చాలా త్వరగా తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అధిక బరువు, ఒబెసిటీ సమస్యలున్న వారు తినడం మంచిది. సాండ్ విచ్, సలాడ్స్ లో అవకాడో స్లైస్ లు యాడ్ చేసుకుని తినవచ్చు. వీటితో స్మూతీ కూడా చేసుకోవచ్చు. రొట్టె పిండిలో కూడా కలుపుకోవచ్చు. ఎలా తీసుకున్నా ప్రయోజనాలు అందుతాయి.

అరటి పండ్లు : కొలెస్ట్రాల్ ని కరిగించడంలో అరటి పండ్లు చాలా బాగా పని చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్, స్టెరాల్స్ శరీరం మరీ అతిగా కొలెస్ట్రాల్ ని గ్రహించడాన్ని అడ్డుకుంటాయి. తద్వారా కొవ్వు క్రమంగా తగ్గిపోతుంది. ఫైబర్ కారణంగా జీర్ణ శక్తి కూడా మెరుగవుతుంది. బరువు తగ్గాలనుకునే వారు రెగ్యులర్ గా అరటి పండ్లు తినవచ్చు. అంతే కాదు. గుండె ఆరోగ్యంగా ఉండాలన్నా అరటి పండు ఔషధంలా పని చేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ లో అరటి పండ్లు తీసుకోవచ్చు. అందులో ఉండే పోషకాలన్నీ అందుతాయి. స్మూతీ రూపంలో కూడా తీసుకోవచ్చు.

కొన్ని పండ్లను పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. అలా అయితేనే అందులో ఉండే ఫైబర్ సరైన విధంగా అందుతుంది. చాలా మంది పండ్ల రసాలు తాగేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. కానీ..ఇలా జ్యూస్ ల కన్నా నేరుగా పండ్లు తినడమే మంచిది. జ్యూస్ చేయడం వల్ల అందులో ఉండే ఫైబర్ తగ్గే అవకాశం ఉంటుంది. రోజూ ఒకే రకమైన పండ్లు తినడం సరికాదు. వారం రోజుల్లో రోజుకో వెరైటీ కాంబినేషన్స్ ట్రై చేయవచ్చు. ఇలా అయితేనే అన్ని రకాల పండ్ల పోషకాలు అందుతాయి. పండ్లతో పాటు ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే ఎప్పుడూ చురుగ్గా ఉండవచ్చు.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులతో జాగ్రత్త



విపరీతమైన ఎండల నుంచి కాస్తంత ఉప శమనం ఇస్తుంది వర్షాకాలం. అప్పటి వరకూ ఉక్కపోతతో ఇబ్బంది పడిన వారు రిలాక్స్ అవుతారు. వర్షాలు పడడం వల్ల వాతావరణం చల్లబడుతుంది. అయితే..ఈ సీజన్ ఎంత ప్రశాంతతనిస్తుందో అదే స్థాయిలో భయాన్నీ ఇస్తుంది. అందుకు కారణం.. సీజనల్ వ్యాధులు. కాస్తంత వానలు పడగానే వెంటనే బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్ లు యాక్టివ్ అవుతాయి. వాటి సంఖ్య ఈ సీజన్ లోనే పెరుగుతుంది. పైగా తేమ కారణంగా చాలా త్వరగా ఓ చోట నుంచి మరో చోటకు వ్యాప్తి చెందుతాయి. అందుకే.. వానాకాలంలో చాలా మంది రకరకాల వ్యాధులతో ఇబ్బంది పడతారు. జలుబుతో మొదలై ఎన్నో సమస్యలు ఇబ్బంది పెడతాయి. అయితే..ఈ సీజన్ లో కాస్త అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు వైద్యులు. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే టెస్ట్ లు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. మరి వర్షాకాలంలో తప్పనిసరిగా చేయించుకోవాల్సిన టెస్ట్ ల వివరాలేంటో చూద్దామా.

వానాకాలంలో ఫ్లూ జ్వరాలు తీవ్ర ఇబ్బంది పెడతాయి. ముఖ్యంగా పిల్లలకు ఇవి ఎక్కువగా సోకుతాయి. ఇమ్యూనిటీ తక్కువగా ఉండడం వల్ల తరచూ జ్వరాల బారిన పడుతూ ఉంటారు. దోమల కారణంగానే ఈ జ్వరాలు వస్తాయి. వీటిని సరైన సమయంలో గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ముప్పు లేకుండా బయటపడవచ్చు. అయితే.. ఎంత త్వరగా కొన్ని రకాల టెస్ట్ లు చేయిస్తే అంత మంచిది. పిల్లలు, వృద్ధుల విషయంలో ఈ జాగ్రత్త తప్పని సరిగా తీసుకోవాలి.

నీటి ద్వారా ఎక్కువగా ఈ వ్యాధులు సోకే ముప్పు ఉంటుంది. అందుకే..ఇంటి చుట్టూ నీళ్లు నిలవకుండా చూసుకోవాలి. దోమల సంతతి పెరగకుండా జాగ్రత్త పడాలి. ఇదే సమయంలో ఏదైనా ఇబ్బంది అనిపించినప్పుడు తప్పనిసరిగా కొన్ని వైద్య పరీక్షలు చేయించాలి. ముందస్తుగా టెస్ట్ చేయించడం వల్ల వ్యాధులను మొదటి దశలోనే అరికట్టేందుకు అవకాశం దొరుకుతుంది. మిగతా వారికి ఇది సోకకుండా అడ్డుకోవచ్చు.

**డెంగీ జ్వరం :** ప్రతి వర్షాకాలం ఎక్కువ మందిని ఇబ్బంది పెడుతున్న వ్యాధి ఇది. అంతే కాదు. ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతుంది కూడా దీని వల్లే. ఒక్కసారి డెంగీ తీవ్రంగా మారిందంటే ప్రాణాపాయం తప్పదు. తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గిపోయి వ్యాధితో పోరాడే శక్తి లేకుండా పోతుంది. ఫలితంగా ప్రాణాల మీదకు వస్తోంది. ముఖ్యంగా చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

ఈడస్ దోమ కుట్టడం వల్ల డెంగీ జ్వరం వస్తుంది. చాలా వేగంగా వ్యాప్తి చెందే వైరల్ ఇన్ఫెక్షన్ ఇది. విపరీతమైన జ్వరంతో ఈ వ్యాధి లక్షణాలు మొదలవుతాయి. ఆ తరవాత ఒళ్లు నొప్పులు, తలనొప్పి, ఒంటి నిండా దద్దుర్లు వస్తాయి. ఒక్కసారిగా ప్లేట్ లెట్ కౌంట్స్ పడిపోతాయి. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు తప్పనిసరిగా Dengue NS1 యాంటీ జెన్ టెస్ట్ చేయించుకోవాల్సి ఉంటుంది. దీంతో పాటు IgM యాంటీ బాడీ టెస్ట్ కూడా చేయించాలని వైద్యులు సూచిస్తున్నారు. వీటి ద్వారా సరైన విధంగా డెంగీని డయాగ్నైజ్ చేసేందుకు వీలవుతుంది.

**మలేరియా :** ఇది కూడా బాడీని పూర్తిగా పీల్చి పిప్పి చేసే వ్యాధి. అంత ఇబ్బంది పెడుతుంది. డెంగీలాగానే దోమకాటు కారణంగా మలేరియా వస్తుంది. వర్షాకాలంలో ఇంటి చుట్టూ నీళ్లు ఎక్కువగా నిలిచిపోతుంటాయి. ఈ మురుగు నీరే దోమల సంతతి పెరగడానికి కారణమవుతుంది. చాలా వేగంగా అవి వాటి సంతతిని పెంచుకుంటాయి. ఈ దోమలు కుట్టాయంటే మలేరియా తప్పదు. ముందుగా చలిజ్వరంతో మొదలవుతుంది ఈ వ్యాధి.

ఆ తరవాత నెమ్మదిగా ఇతర లక్షణాలు కనిపి స్తాయి. విపరీతంగా నీరసపడిపోతారు. చెమటలు ఎక్కువవుతాయి. కొంతమందిని వాంతులు, విరేచనాలు కూడా ఇబ్బంది పెడతాయి. ఈ లక్షణాలు కనిపించినప్పుడు మలేరియాగా అనుమానించాలి. ఆ సమయంలో తప్పనిసరిగా పెరిఫెరల్ బ్లడ్ స్మియర్ PBS టెస్ట్ చేయించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు వైద్యులు. దీంతో పాటు ర్యాపిడ్ మలేరియా యాంటీ జెన్ట్ టెస్ట్ కూడా అవసరమని అంటున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టాన్ని పకడ్బందీ గా అమలు చేయాలి...

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



కాకినాడ,ఆగస్టు 20:(జిఎస్ బి వార్త) గర్భస్థపిండజన్యుపరమైనలోపాలు, క్రోమోజోమ్ సమస్యలను గుర్తించడానికి మాత్రమే అల్ట్రా స్కానింగ్ టెక్నిక్ వాడాలి తప్ప,

ఈ యొక్క సాంకేతికతను లింగ నిర్ధారణ కొరకు దుర్వినియోగం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి మల్టీ మెంబర్ ఎప్రోపియేట్ అథారిటీ మరియు జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగాజిల్లాలోచట్టంఅమలు తీరు,స్కానింగ్ కేంద్రాల నమోదు, తనిఖీలు,ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు తదితరఅంశాల పై కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భ్రూణ హత్యల ను అరికట్టడం తో పాటు జిల్లాలో స్త్రీ,పురుష నిష్పత్తి లో సమతుల్యత ను సాధించేందుకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం--1994 ను పకడ్బందీ గా అమలుచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 20 డేకాయి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు.ఆడపిల్లలనిష్పత్తి తక్కువగా నమోదవుతున్న ఆరోగ్య ఆరోగ్య కేంద్రాల పరిధి లో విస్తృత అవగాహన తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తూ లింగ సమానత్వాన్ని సమతుల్యతను కాపాడాలని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాలలో జన్మించే శిశువులలో బర్త్ డిఫెక్ట్స్ఉన్న వారి గురించి రికార్డు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ డాక్టర్లు క్రానిక్ మందులు వాడుతూ ప్రజల ప్రాణాల మీదకితెస్తున్నారని వీరికార్యకలాపాలనునియంత్రించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని ఆ దిశగా ఎన్జీవోలు సహకారం తో చర్యలు చేపట్టాలన్నారు... స్థానిక నవజాత శిశుఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని స్థానికం గా జిల్లా కలెక్టర్ వారి ద్వారా నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు... గర్భస్థశిశువులింగాన్నినిర్ధారించడం, వెల్లడించడం,లింగ నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించడం చట్టవిరుద్ధ మని స్పష్టం చేశారు. వైద్య సాంకేతికతనుదుర్వినియోగం చేస్తూ,భ్రూణ లింగ నిర్ధారణకు పాల్పడే వ్యక్తులు,సంస్థలపై ఎట్టి పరిస్థితుల్లోనూఉపేక్షచూపరాదన్నారు.అలాగే,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే వైద్యులు,సిబ్బంది,స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రమే కాకుండా,లింగ నిర్ధారణకు ప్రోత్సహించే,సహకరించే లేదా అటు వంటి చర్యలకు మధ్య వర్తిత్వం వహించే వ్యక్తుల పైనా చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ కేంద్రం లో చట్ట పరమైన నిబంధనలు,రికార్డుల నిర్వహణ,పరీక్షల కు సంబంధించిన వివరాల నమోదు,సంబంధిత ఫారాల నిర్వహణ తదితర అంశాల ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన లోపాలను నమోదు చేసి,వాటిపై నిర్దేశిత కాలవ్యవధిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ, పురుష నిష్పత్తిని నిరంతరం పర్యవేక్షిస్తూ,బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భ్రూణ లింగ నిర్ధారణ,భ్రూణ హత్యలు సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగించే చర్యలని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్టంలోని నిబంధనలను తప్పని సరి గా పాటించాలని,నిబంధన ల ఉల్లంఘనలకు పాల్పడి తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో చట్టం అమలు మరింత సమర్థ వంతంగా ఉండేందుకు వైద్య, ఆరోగ్య,రెవెన్యూ,పోలీస్ మరియు సంబంధిత శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్పందించి,వాస్తవాలను నిర్ధారించేందుకై డెకాయ్ ఆపరేషన్లు చేపట్టి న్యాయం సాధించే విధంగా అవసరమైన తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు చేపట్టుటకు రెవెన్యూ,పోలీసులు మరియు ఆరోగ్య విభా గాలతో సమన్వయం చేసుకోవాలన్నారు.భ్రూణ హత్యల ను పూర్తిగా అరికట్టి,బాలికల జననానికి అనుకూలమైన సామాజిక వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. "ఆడపిల్లను కాపాడుదాం సృష్టిని రక్షిద్దాం"అనే భావన తోఅధికారులు, వైద్య వర్గాలు,ప్రజలు సమిష్టి గా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కమిటీ సభ్యుల అనుమతి తో రెండు అల్ట్రాస్కానింగ్ కేంద్రాలను ప్రతిపాదనలకు ఆమోదంతెలిపారు. 9 అల్ట్రా స్కానింగ్ కేంద్రాలకు రెన్యువల్ కు ఆమోదం తెలిపారు 11 అల్ట్రా స్కానింగ్ కేంద్రాలలో మార్పులు చేర్పులకు ఆమోద ముద్ర వేశారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత ,డి ఐ ఓ డాక్టర్ కె వీ సుబ్బరాజు, డాక్టర్ అమల, పెద్దాపురం డి ఐ ఓ ఎన్ ప్రశాంతి, ఎన్జీవో యాళ్ల పద్మలత , పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి నాగబాబు, హెచ్ఈఓ సూర్యచంద్రరావు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో 'నెట్ జీరో హెల్త్ క్యాంపస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి..




కాకినాడ,ఆగస్టు20(జిఎస్ బి వార్త): సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించే లక్ష్యంతో చేపట్టిన "నెట్ జీరో హెల్త్ క్యాంపస్" ప్రాజెక్టు ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో సమావేశపు మందిరం లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ .హరేంధిర ప్రసాద్.. నెట్ జీరో హెల్త్ క్యాంపస్" ప్రాజెక్టు అమలుపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ, గురుకుల పాఠశాల, పంచాయతీ,డ్వామా ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెట్ జీరో హెల్దీ క్యాంపస్ ప్రాజెక్టు అమలు తీరు, మొక్కల పెంపకం, సోఫ్ కిట్, ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, మధ్యాహ్న భోజనం, వసతి గృహాల్లో చేపట్టిన మరమ్మతులు, పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ వంటి అంశాలపై సంక్షేమ వసతి గృహాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నెట్ జీరో ప్రాజెక్టులో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన "మొక్కల పెంపకం" కార్యక్రమాన్ని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో వేగవంతం చేయాలన్నారు. ఈ నెట్ జీరో హెల్దీ క్యాంపస్ ప్రాజెక్టును జిల్లాలో తొలి దశ కింద 19 సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లాలో పటిష్టంగా అమలయ్యేలా చూడటం ద్వారా విద్యుత్, నీటి వనరులు ఇతర నిర్వహణ వ్యయం తగ్గించడంతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా లోని సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థల ప్రాంగణాల్లో పచ్చదనాన్నిపెంపొందించేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. వసతి గృహాల్లో సోఫ్ కిట్ ఏర్పాటు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన,రుచికరమైన భోజన పదార్థాలు అందించాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రు లకు అవగాహన కల్పించి, సంతృప్తి స్థాయిని పెంచేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ధనియాలు ఉంటే చాలు, థైరాయిడ్ సమస్యలకు చెక్ పెట్టొచ్చు

బీపీ, షుగర్ తో పాటు ఎక్కువ మందిని ఇబ్బంది పెడుతున్నాయి థైరాయిడ్ సమస్యలు. కొందరు హైపోథైరాయిడ్ తో బాధ పడుతుంటే మరి కొందరు హైపర్ థైరాయిడ్ తో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. శరీరంలో రకరకాల మార్పులు వస్తాయి. కొంత మంది ఉన్నట్టుండి బరువు పెరుగుతారు. ఇంకొందరిలో నెలసరి సరిగ్గా రాదు. మరి కొందరిలో బాడీ మెటబాలిజం దెబ్బ తింటుంది. ఇలా ఇబ్బందులు పడినప్పుడు మందులు వాడుతుంటారు. మెడికేషన్ ఫాలో అవడంలో తప్పేమీ లేదు. అది అవసరం కూడా. కానీ దాంతో పాటుగా కొన్ని చిట్కాలు పాటిస్తే త్వరగా సమస్య నుంచి బయటపడవచ్చు. అలాంటి ఓ చిట్కా గురించి చెప్పారు ఎక్స్ పర్ట్. కేవలం పిరికెడు ధనియాలతోనే థైరాయిడ్ సమస్యలకు చెక్ పెట్టవచ్చు అని వివరించారు. మరి ధనియాలకి, థైరాయిడ్ కి లింక్ ఏంటి, ఎలా వాడితే తగ్గుతుందో తెలుసుకుందాం.

ధనియాలను వంట కోసం రెగ్యులర్ గా వాడుతూనే ఉంటారు. కాకపోతే పొడి రూపంలో వినియోగిస్తారు. ఏ కూర చేసినా సరే కాస్తంత ధనియాల పొడి వేస్తే వాసన అదిరిపోతుంది. అంతే కాదు. రుచి కూడా మారిపోతుంది. ఆ ధనియాల ఫ్లేవర్ వచ్చిందంటే చాలు. కూర చాలా టేస్టీగా అనిపిస్తుంది. అయితే..ధనియాలు కేవలం రుచి కోసమే కాదు. ఎన్నో ఏళ్లుగా ఆయుర్వేదంలో వీటికి ప్రాధాన్యత ఉంది. జీర్ణ సమస్యలను పోగొట్టడం నుంచి షుగర్ లెవెల్స్ ని కంట్రోల్ చేయడం వరకూ ఎన్నో విధాలుగా ఇవి ఉపయోగపడతాయి. వీటిలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. బీపీ, కొలెస్ట్రాల్, క్యాన్సర్, డయాబెటిస్..ఇలా అన్ని జబ్బులకూ ఇవి చెక్ పెట్టేస్తాయి. అన్ని ఔషధ గుణాలు ఇందులో ఉంటాయి. అయితే..ఈ అన్ని వ్యాధులతో పాటు థైరాయిడ్ ని తగ్గించడంలోనూ ఇది తోడ్పడుతుంది.

థైరాయిడ్ గ్రంథి పని తీరు సరిగ్గా లేనప్పుడు ఈ వ్యాధి వస్తుంది. ఇందులో రెండు రకాలుంటాయి. హైపోథైరాయిడిజం..అంటే థైరాయిడ్ హార్మోన్స్ తక్కువగా విడుదల కావడం. ఇక రెండోది హైపర్ థైరాయిడిజం. అంటే హార్మోన్స్ ఎక్కువ మొత్తంలో రిలీజ్ కావడం. అయితే..హైపోథైరాయిడిజం వచ్చినప్పుడు బరువు పెరగడం, అలసటతో పాటు మలబద్ధకం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇక హైపర్ థైరాయిడిజం వచ్చినప్పుడు ఉన్నట్టుండి బరువు తగ్గడం, ఆందోళన, తరచూ చెమటలు పట్టడం లాంటి సింప్టమ్స్ కనిపిస్తాయి. ఈ లక్షణాలను బట్టి అది ఏ రకమైన సమస్య అని గుర్తించవచ్చు. వీటిని మందులతో తగ్గించుకోవచ్చు.

థైరాయిడ్ అంటే ఏంటి, ధనియాల ఉపయోగాలేంటి. ఈ రెండింటి గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు ధనియాలతో థైరాయిడ్ ఎలా తగ్గించుకోవాలో చూద్దాం. ధనియాలు తీసుకోవడం వల్ల థైరాయిడ్ గ్రంథి పని తీరు మెరుగవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్స్ మరీ ఎక్కువగా కాకుండా, మరీ తక్కువగా కాకుండా సరైన విధంగా విడుదలయ్యేలా ధనియాలు తోడ్పడతాయి. వీటిలో %ు3, ౧%4 హార్మోన్స్ విడుదలయ్యేందుకు సహకరిస్తాయి. తద్వారా మెటబాలిజం మెరుగవుతుంది. ధనియాలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇక వీటిలో ఉండే విటమిన్ కె ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. క్యాల్షియం వల్ల ఎముకలు గట్టి పడతాయి. అదే విధంగా థైరాయిడ్ గ్రంథి పని తీరు మెరుగవుతుంది. మెగ్నీషియం, పొటాషియం కండారల పని తీరుని మెరుగు పరుస్తాయి. థైరాయిడ్ తగ్గడానికి ధనియాలను కొన్ని పద్ధతుల్లో వాడవచ్చు. మొట్టమొదట ధనియాల వాటర్ గురించి తెలుసుకుందాం. రెండు కప్పుల నీళ్లలో ధనియాలు వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఈ నీటిని వడబోసి తాగాలి. పరగడుపున తీసుకుంటే రెట్టింపు ప్రయోజనాలుంటాయి. ఇక ధనియాలను మరో విధంగా కూడా వాడవచ్చు. ధనియాల పొడిని మీరు తినే ప్రతి ఫుడ్ లోనూ యాడ్ చేసుకోవాలి. లేదా డ్రింక్స్ లో కూడా కలుపుకోవచ్చు. మిల్క్ షేక్స్, పల్చని మజ్జిగ లాంటి డ్రింక్స్ లో కలుపుకుని తాగవచ్చు. ఇక హెర్బల్ టీ రూపంలోనూ ధనియాలను వాడవచ్చు. వేడి నీళ్లలో ధనియాలు వేసి బాగా మరిగించాలి. కాసేపటి తరవాత వడబోసి ఆ ధనియాల టీ తాగాలి. ఇక వంటలో ప్రతి కూరలో ధనియాల పొడి కలపడం ద్వారా థైరాయిడ్ ని కంట్రోల్ చేయవచ్చు.

## నిజమైన నిరుపేదలను గుర్తించడం గ్రామ సంఘాల బాధ్యత..



కోరుకొండ ఆగస్టు 20 (జిఎస్ బి వార్త ) : నిజమైన నిరుపేదలను గుర్తించడం గ్రామ సంఘాల బాధ్యతని సెర్ఫ్ అడిషనల్ సీఈవో శ్రీరాములు నాయుడు అన్నారు. కోరుకొండ మండలం లో గల శివపార్వతి గ్రామ సంఘం లో తూర్పుగోదావరి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్అయిన బి .నగేష్ ఆధ్వర్యంలో జరిగిన జీరో పావర్టీ సమావేశమునకు రాష్ట్రస్థాయి సర్ఫ్ ఎడిషనల్ సీఈఓ శ్రీరాములు నాయుడు ముఖ్య అతిథిగా హాజరైనారు. నిజమైన నిరుపేదలను గుర్తించుటలో గ్రామ సంఘాలకు బాధ్యత ఇవ్వడం వల్ల పారదర్శకమైన ప్రతిఫలాలు వస్తాయని తెలియజేశారు. నిరుపేదలకు సామాజిక బాధ్యత వహిస్తూ మహిళా సంఘాలే నెల పొదుపులు చేసుకుంటూ నిరుపేదలైన వారికి అండగా నిలిచి ఆదుకోవాలని వివరించారు అప్పుడే మహిళా సంఘాలకు అర్థం ఉంటుందని తెలియజేశారు ఈ సమావేశ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యం నాయుడు, డిపిఎంఐబి సంపత్ కుమార్, డిపిఎం బిఎల్ జనార్దన్ రావు, డిపిఎం ఫైనాన్స్ శ్రీనివాసరావు డిపిఎం ఎల్ హెచ్ హేమంత్, స్త్రీ నిధి ఏజీఎం మేరీ, ఉన్నతి ఏపిఎం త్రిమూర్తులు ఫామ్ ఏపీఎం నాగలక్ష్మి ఫామ్ ఏపీఎం హేమలత, ఫామ్ ఏపిఎం వెంకట్, ఐ బి ఏ పి ఎం శ్రీనివాసరావు, మండల సమైక్య ప్రతినిధులు, గ్రామ సంఘం సభ్యులు, ఏపీఎం నాగార్జున ఎల్ సి పద్మారావు, మరియు సీసీలు కృష్ణ, రామచక్రం , నాగమణి మరియు అకౌంటెంట్ మొదలగువారు హాజరు కావడం జరిగినది.

## రేపు కాకినాడ రూరల్ ఎంపీడిఓ కార్యాలయంలో

## "వన్ మంత్--వన్ విలేజ్ -- ఫోర్ విజిట్స్" కార్యక్రమం..

**కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ ఎంపీడిఓ కార్యాలయంలో ఉ. 10 గంటల నుంచి మ.01 గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీల స్వీకరణ.. జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్**

కాకినాడ, ఆగస్టు 20: "ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని ఈ నెల 22 కాకినాడ రూరల్ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించే ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం ఈనెల 21న ప్రభుత్వ శెలవు కారణంగా శుక్రవారానికి బదులుగా ఈ నెల 22వ తేదీ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అంశాన్ని అర్జీ దారులు, డివిజన్, మండల అధికారులు గమనించి జిల్లా కలెక్టర్ కోరారు. 22వ తేదీ, శనివారం రమణియ పేటలోని కాకినాడ రూరల్ ఎంపీడిఓ కార్యాలయంలో ఉ.10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడంజరుగుతుందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అలాగే డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు శనివారం కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9:30 నిమిషాలకే విధిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కాయిర్ బోర్డ్ పధకాలు సద్వినియోగము చేసుకోవాలి

### 'ఒక కుటుంబం--ఒక వ్యాపారవేత్త' విజన్‌తో మహిళలకు స్వావలంబన

### - మెప్మా పిడి టి. కనక రాజు




బొమ్మూరు, రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : మంగళవారం మరియు బుధవారం స్థానిక రాజమహేంద్రవరం, బొమ్మూరు , మెప్మా కార్యాలయము నందు కాయిర్ బోర్డ్ వారి ఆధ్వర్యములో మెప్మా మరియు డి.ఆర్.డి.ఏ సభ్యులకు రెండు రోజులు అవగాహన మరియు శిక్షణ కార్యాక్రమము నిర్వహించడము జరిగినది . స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న స్థాయి వ్యాపారాలను ప్రారంభించి, ప్రభావవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త (OFOE)" విజన్‌లో భాగంగా కాయిర్ బోర్డ్ వారి పధకాలు మరియు వారి సేవలు సద్వినియోగము చేసుకోని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కాయిర్ బోర్డ్ వారి ద్వారా PMEGP ( ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమము) SFURTI ( సాంప్రదాయ పరిశ్రమల పునరుద్దరణ కోసం నిధి పథకము) జవ్ ( కాయిర్ వికాస్ యోజన) , ASPIRE ( ఆవిష్కరణ, గ్రామీణ పరిశ్రమ ఉ పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహ పథకము) క్రింద కొత్త యూనిట్లు ఏరాటు చేసుకోవాలని తెలిపారు, రెండు రోజుల అవగాహన మరియు శిక్షణ అనంతరము , గురువారము సభ్యులు అందరు పసలపూడి గ్రామ ఉత్పత్తులు సందర్శనకు హాజరు కావలసినదిగా తెలిపారు, ఇవి కాక కాయిర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం నందు అందిస్తున్న ఉచిత శిక్షణా కోర్సులు మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని సూచనలు చేసారు. శిక్షణ మరియు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే మహిళలు కాయిర్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయము , స్వరాజ్ నగర్, ధవళేశ్వం వారిని సంప్రదించాలని సూచించారు. "ఒక కుటుంబం--ఒక వ్యాపారవేత్త" విజన్‌ను సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయిర్ బోర్డు అధికారులు శ్రీ పవన్ కిరణ్, ఏ.ఆర్.ఓ , శ్రీ కుషన్ , ప్రొఫిసర్ ఇంచార్జ్, జిల్లా ఎంప్లాయి మెంట్ మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీమతి సి.హెచ్ శిరీష, రతన్ టాటా సి.ఇ.ఓ, షరీఫ్, ఇండస్ట్రియల్ అధికారులు మెప్మా, డి.ఆర్.డి.ఏ జిల్లా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో దేవాదాయశాఖ ఏడీసి చంద్రశేఖర్ ఆజాద్



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 20 : శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ (ఏడీసి) శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ గురువారం విచ్చేసారు. రత్నగిరిపై దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ ఏ డి సి చంద్రశేఖర్ ఆజాద్ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.ఈసందర్బంగా ఆయన స్వామివారి వ్రతాన్ని ఆచరించారు. వ్రతం అనంతరం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆస్థాన వేధ పండితులు ఆశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేశారు. చైర్మన్ ఐవి రోహిత్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. పలు విభాగాలు పరిశీలన ఏడీసి ఆజాద్ దేవస్థానంలో పలు విభాగాలు పరిశీలించారు. స్వామివారి ప్రసాదం తయారీ విభాగాన్ని (భూతాధి), అలాగే నిత్య అన్నప్రసాద విభాగాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తయారీ విధానం, పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అన్నదాన విభాగంలో సామాన్య భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. భక్తులకు అందుతున్న భోజన నాణ్యతను స్వయంగా వారినే అడిగి తెలుసుకున్నారు.భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రతీ ఉద్యోగి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓలు పాలంకి జగ్గారావు, బలువు సత్య శ్రీనివాస్, సూపరింటెండెంట్లు చెక్కుల రమణ,గంటా విష్ణు, పోల్నాటి లక్ష్మీనారాయణ, ఏఈ రాంబాబు,అత్తి సత్తిబాబు,ఆలయం మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో తనిఖీ లు



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : జిల్లా స్థాయి జాయింట్ ఇన్సఫ్రెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఐదు వసతి గృహాల్లో సమగ్ర తనిఖీలు జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో పారిశుధ్యం, ఆహార నాణ్యత, తాగునీటి భద్రత, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించే కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాలుగు వసతి గృహాల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు డా. పి. కోమల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి, డా. కె. సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ శ్రీ ఎం. సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ, శ్రీ డి. లక్ష్మణరావు, ఎస్టీ సంక్షేమ శాఖ, డా. గోపాలకృష్ణ, ఫుడ్ సేఫ్టీ అధికారి, శ్రీమతి ఛాయాదేవి, అసిస్టెంట్ డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, డా. టి. మనోజ్, జిల్లా సర్వైలెన్స్ అధికారి మరియు సంబంధిత సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రింది ఐదు వసతి గృహాలను తనిఖీ చేశారు: పీఎంఎస్ ఎస్టీ గర్ల్స్ హాస్టల్ – 1, పీఎంఏస్ ు గర్ల్స్ హాస్టల్ –3, గవర్నమెంట్ బీసీ బాయ్స్ హాస్టల్ , గవర్నమెంట్ బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్ – అర్బన్ గవర్నమెంట్ బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్ – రూరల్ తనిఖీల సందర్భంగా వసతి గృహాల్లోని పారిశుధ్య పరిస్థితులు, విద్యార్థులు నివసించే గదులు, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి లభ్యత మరియు భద్రత తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా వంటగది పరిశుభ్రత, వంట చేసే విధానం, ఆహార పదార్థాల నిల్వ ప్రాంతం, ముడి ఆహార పదార్థాల నిల్వ, ఆహార పదార్థాల నాణ్యత మరియు భద్రత వంటి అంశాలను ఫుడ్ సేఫ్టీ మరియు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం సురక్షితంగా నిల్వ చేయడం, పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయడం, సురక్షితమైన తాగునీటిని అందించడం, మరుగుదొడ్లు మరియు నివాస గదులను పరిశుభ్రంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం మరియు మెరుగైన పారిశుధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. పి. కోమల తెలిపారు. వసతి గృహాల్లో ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని ఆమె తెలిపారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకువెళ్లి, అవసరమైన దిద్దుబాటు చర్యలు, తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులుతెలిపారు.

## స్థానిక సంస్థ లు ఎన్నికలు ల్లో జనసేన వ్యూహం



అమరావతి (జిఎస్ బి వార్త) అసెంబ్లీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన శాసనసభ కమిటీ సమావేశం నిర్వహించారు.జనసేన పార్టీ మంత్రులు నాదండ్ల మనోహర్, కందుల దుర్గేష్, నాగబాబు సహా డిప్యూటీ సీఎం కార్యాలయంలో జరిగిన జనసేన లెజిస్లేటర్ పార్టీ సమావేశంలోపాల్గొన్నారు. ఈ సందర్బంగా స్థానిక సంస్థ లు ఎన్నికలు ల్లో జనసేన పార్టీ ఏ విధంగా అభ్యర్థులు ను బరిలో దించాలని సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష, ఐ పోలవరం ఎమ్మెల్యే బాలరాజు, విశాఖపట్నం ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ, జనసైనికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ముందుకు సాగాలని చర్చించారు.

## అంగన్వాడీ, పాఠశాలల్లో బోధనా పద్ధతులు,

## చిన్నారుల పోషణ ప్రమాణాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



దేవరపల్లి(జిఎస్ బి వార్త) దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అంగన్వాడీ ప్రీ స్కూల్, శ్రీ రంగరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత అంగన్వాడీ ప్రీ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, వారి ఆరోగ్య పరిస్థితులు, ప్రీ స్కూల్‌లో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా శ్యామ్ కేటగిరీలో ఉన్న పిల్లల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, వారికి నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ వారి అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని హాజరు, అభ్యాస పుస్తకాలు, ఇతర రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై పరిశీలన అనంతరం శ్రీ రంగరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి విద్యా, అభ్యసన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నకు ఓ విద్యార్థిని చక్కగా సమాధానం రాయడంతో ఆమెను అభినందించి, ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మరింత బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రాజెక్టులను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు

పాఠశాల మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్ వాలీబాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి క్రీడా ప్రస్థానం, సాధన గురించి తెలుసుకుని అభినందించారు. జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వారితో కలిసి గ్రూప్ ఫోటో తీసుకోవడం జరిగింది. విద్యార్థుల్లో విద్యతో పాటు క్రీడలు, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, మెరుగైన విద్య, పరిశుభ్రమైన వాతావరణం, క్రీడా సౌకర్యాలు అందేలా అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో

## ఆగస్టు 22న ప్రత్యేక 22-ఏ మేళా



కొవ్వూరు (జిఎస్ బి వార్త) : కొవ్వూరు డివిజన్ పరిధిలో 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 22వ తేదీ శనివారం ప్రత్యేక 22-ఏ మేళా నిర్వహించనున్నట్లు కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. ఆనందరావు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ, ఆగస్టు 22న ఉదయం 11 గంటల నుంచి కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక 22-ఏ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు లేదా పరిష్కరించాల్సిన అంశాలు ఉన్న అర్జీదారులు, తమ భూమికి సంబంధించిన అవసరమైన పత్రాలు, ఆధారాలతో మేళాకు హాజరై దరఖాస్తులు సమర్పించవచ్చని ఆర్డీవో తెలిపారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నిషేధిత జాబితాలో తమ భూములు ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హత కలిగిన భూయజమానులు ఈ ప్రత్యేక మేళాను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో కె. ఆనందరావు సూచించారు.

## పేద వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతర కృషి

### నియోజకవర్గ స్థాయి సమావేశంలో పరిశీలికులు పెచ్చెట్టి చంద్రమౌళి



కాకినాడ, (జిఎస్ బి వార్త ) పేద వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి పేర్కొన్నారు. కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బుధవారం జగన్నాధపురం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక 18 వ డివిజన్ నందు పర్యటించి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెచ్చెట్టి చంద్రమౌళి, వనమాడి మోహన్ వర్మ, మల్లిపూడి వీరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2, ఉచిత ఇసుక, పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని, బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువ కావాలని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తుమ్మల రమేష్, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, పలివెల రవి అనంత కుమార్, ాఖ రహీం, చింతలపూడి రవి, తాజుద్దీన్, పల్లా సురేష్, ఓలేటి రత్నసాగర్, చొక్కా గిరి, బొడ్డు శివాజీ, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీఆర్ బాండ్ల కుంభకోణం నిందితులపై చర్యలు

## చేపట్టాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ, ఆగస్ట్ 20(జిఎస్ బి వార్త) గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ సిటీ నియోజకవర్గంలో గత పాలకులు చేపట్టిన టీడీఆర్ బాండ్ల కుంభకోణం నిందితులపై చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) గురువారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలపై టీడీఆర్ బాండ్ల పేరుతో సుమారు 660 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నారని, ఈ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టినట్లు చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు బాండ్ల రూపంలో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోదని, ఇప్పటికైనా కుంభకోణం చేపట్టిన నిందితులపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సమాధానం ఇస్తూ గతంలో కూడా ఈ బాండ్ల కుంభకోణంపై శాసనసభలో చర్చించామని విజిలెన్స్ విచారణ కూడా చేపట్టినట్లు చెప్పారు. త్వరలోనే నిందితులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వనమాడికి డిప్యూటీ స్పీకర్ బదులిచ్చారు.

## పుష్కర ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులను

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పోలవరం (జిఎస్ బి వార్త) పుష్కర ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు. కార్యక్రమం లో పాల్గొన్న ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వర రావు, ఈఎన్సి నరసింహ మూర్తి, మరియు ఏజెన్సీ ల ప్రతినిధులు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్రకు సాగు, తాగు నీరందించే పోలవరం ఎడమ కాలువ పనుల్లో తట్టమట్టి పని కూడా చేయలేదు. కూటమి ప్రభుత్వం 2ఏళ్ళలోనే పోలవరం ఎడమ కాలువ పనులకు1800 కోట్లు ఖర్చు చేసింది. అత్యంత క్లిష్టమైన పంపా, తాండవ, ఏలేరు నదులతో పాటు,11 చోట్ల హైవే క్రాసింగ్ వంతెనల పనులు పూర్తి చేశాం. 5ఏళ్ళ గొడ్డలి పార్టీ పాలనలో పోలవరం ఎడమ కాలువ పనులు చేయకపోవడం వల్లే నేడు అనేక అడ్డంకులు అధిగమించాల్సి వస్తుంది. నాడు పోలవరం ప్రాజెక్ట్ కు కేంద్రం ఇచ్చిన 3850 కోట్ల రియంబర్స్మెంట్ నిధులను, అటు నిర్వాసితులకు, ఇటు ప్రాజెక్ట్ పనులకు ఖర్చు చేయకుండా దారి మళ్ళించారు. ఎల్ నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కా, ఎంతో జాగ్రత్త గా కాపాడుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. పుష్కర లిఫ్ట్ స్కీం పైప్ లైన్ పనులు కు సంబంధించి, ప్రతి రోజూ సమీక్ష చేస్తున్నాం. గత 8 ఏళ్ళ నుండి పెండింగ్ లో ఉన్న మ్యాని ఫోల్డ్, ప్రెజర్ మెయిన్, డెలివరీ సిస్టమ్ వంటి క్రిటికల్ పనులను శరవేగంగా పూర్తి చేసేలా, రాత్రి, పగలు పనులు చేస్తున్నాం. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసుకుంటూ, ఉత్తరాంధ్రకు నీళ్ళు ఇచేలా, 29 కోట్లతో పుష్కర ఎత్తిపోతల పైప్ లైన్ పనులు పూర్తి చేస్తున్నాం.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.